స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101929

సంపుటి 16 సంచిక 340 * హైద్రాబాదు 27—12—1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయాపైసలు

కాటూరి పేర మూడు బహుమతులు

హైదరాబాద్, డిసెంబరు 26

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలలో తెలుగులో అత్యధిక మార్కులు తెచ్చుకున్న ముగ్గురికి మూడు బహుమతులు ఇచ్చుటకు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు సంస్మరణ కమిటీ నిర్ణయించింది.

కీర్తిశేషులు శ్రీ కాటూరి పేర ఈ కమిటీ రు. 10500 ప్రోగుచేసి సాలీనా ఈ బహుమతుల ఇచ్చుటకు ఒక నిధిని ఏర్పరచ దలుస్తున్నది. ఇందుకుగాను ఇప్పటివరకు రు. నాల్గువేలు వసూలు చేయబడినవి.

విద్యా వ్యాప్తికి కొత్త ప్రయోగం

బొంబాయి, డిసెం 26: మహారాష్ట్రలోని దక్షిణ అలగామ్ జిల్లాలో వచ్చిన విద్యా వ్యాప్తికి కొత్త ప్రయోగం జేయబడింది. ఒళ్ళకు వెళ్ళేబాల బాలికలు విద్యార్థులు కాని తమ తల్లిదండ్రులకు ఇంట్లకు వచ్చిన తర్వాత చదువు చెప్పాలి, వ్రాయడం నేర్పాలి. ఈ విధముగా ప్రతి గ్రామంలో అంతా విద్యావంతులైన తర్వాత వేడుక జరుపబడి ఆ తర్వాతి విద్యా వ్యాప్తికు ఇతర చర్యలు తీసుకొనబడుతాయి.

ఇట్టి ప్రయోగానికి చెందిన వార్తలు సాధారణముగా మన పత్రికలలో రావని ఇక్కడ భారత వర్కింగ్ జర్నలిస్టుల కాన్ఫరెన్స్ వార్షిక సమావేశంలో ప్రధాని నెహ్రూ చెప్పినారు.

దేశాభివృద్ధి కృషికి విశేషముగా వార్తాప్రాముఖ్యం: నెహ్రూ విజ్ఞప్తి

సరళమైన శైలిలో వార్తలు వ్రాయాలని, భాషా పత్రికల అభివృద్ధిపట్ల శ్రద్ధవహించాలని హితవు

బొంబాయి, డిసెం 26

భారతావనిలో జరుగుతున్న అభివృద్ధి కృషినీ, దేశవ్యాప్తముగా సంభవిస్తున్న ఆసక్తికరమైన పరిణామాలనూ, ప్రగతివల్లా విద్యవల్లా జనజీవితములో వచ్చిన బృహత్ పరిణామాలను గురించిన వార్తలకు విశేషప్రాధాన్యము ఇవ్వాలని ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశంలో నివార్తా పత్రికలను కోరారు.

వర్కింగ్ జర్నలిస్టుల (పత్రికా రచయితల) సమాఖ్య పదకొండవ వార్షిక సమావేశానికి నేడు బొంబాయిలో ప్రధాని ప్రారంభోత్సవంచేశారు.

శీఘ్రగతిన పెరుగుతున్న పట్టి, మరియు గొప్ప భవిష్యత్తుగలట్టి భారతీయ భాషలలో వెల్వడుతున్న వార్తా పత్రికల అభివృద్ధికి అత్యధిక శ్రద్ధ వహించాలనికూడా వార్తా పత్రికల పరిశ్రమలతో సంబంధం గలిగిన పట్టి, మరియు పత్రికారచయితలను ప్రధాన మంత్రి కోరారు.

వార్తలను వ్రాయడంలో, మరియు ఇంగ్లీషునుండి వార్తలను అనువదించడములో సులభమైన భాషను, సరళమైన శైలిని వాడడానికి పత్రికా రచయితలు ప్రయత్నించాలని ఆయన సూచించారు. అలా వ్రాయడంవల్ల, వార్తాపత్రికల పాఠకుల సంఖ్య పెరగడమే కాకుండా, దానికి సంబంధించిన భాష నవనవోన్మేషంకావడానికికూడా సహకరిస్తుందని నెహ్రూ అన్నారు.

"ఇంగ్లీషు నుండి ఇతర భాషలకు శరవేగంతో వార్తలను పత్రికలు అనువదించుకోవల్సి ఉంటుంది. దాని ఫలితంగా భాషకు అర్థం లేకుండా పోతుంది. అదొక రకమైన బలహీనమైన పత్రికా భాష" అని నెహ్రూ ప్రస్తావించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ యం. వి. సేఠ్ అతిథులకు, ప్రధానికి స్వాగతం చెప్పారు.

ప్రెస్ కౌన్సిల్‌లోని అంశాలకు సంబంధించి స్వాగతోపన్యాసములో శ్రీ సేఠ్ వెలిబుచ్చిన అభిప్రాయాలతో తాము ఏకీభవిస్తున్నామని ప్రధాని చెపుతూ, పత్రికలకు స్వేచ్ఛవుండాలనీ ప్రభుత్వంచే కంట్రోలు చేయబడరాదనీ అన్నారు.

ప్రభుత్వం పత్రికల్ని కంట్రోలు చేయరాదు

ప్రెస్ కమీషన్ సూచించినట్లుగా న్యూస్‌ప్రింట్ వినియోగంపై తెలివిగా వినియోగంపై సొమ్ములు బదులుగా ప్రభుత్వం ఈ ప్రెస్ కౌన్సిలుకు ఆర్థిక సహాయం చేస్తుందని ఈ బిల్లులోని అంశం ఉద్దేశిస్తున్నందుకు శ్రీ సేఠ్ విమర్శించారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "మీ ఆమోదముతో అది [ఆ బిల్లు] పూర్తిగా ఏకీభవించక పోవడము స్పష్టం" తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవలసినదిగా ప్రధాని ఈ సమాఖ్యను కోరారు.

పత్రికలకు స్వీయ క్రమ శిక్షణ

ప్రెస్ కౌన్సిల్‌కు అనుబంధి చివని చేసే వారి సాధారణా మోదానికి అనుగుణంగానే అని ఏర్పాటు కాగలదని నెహ్రూ వారికి ఇచ్చారు.

ఆ బిల్లుకు సంబంధించిన వివరాలు తనకు తెలియవని చెపుతూ పత్రికలకు సంబంధించిన విషయాలనే ఈ ప్రెస్ కౌన్సిల్ ఉద్దేశించింది, అంటే పత్రికలకు స్వీయ క్రమశిక్షణ కల్పించడానికే సంకల్పించినట్లు నెహ్రూ తెలియజేశారు.

పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడేటప్పుడు కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయని నెహ్రూ అంటూ "పత్రికా అంటే ఏమిటి? పత్రికా రచయితలా, యజమానులా, లేదా సంపాదకులా? ఎవరికి స్వేచ్ఛ?" అని ప్రశ్నించారు.

పత్రికా స్వేచ్ఛ అంటే ఏమిటి?

"పత్రికా స్వేచ్ఛ అంటే పత్రికను నడిపే వారిది స్వేచ్ఛకాదు. అట్టి స్వేచ్ఛను ప్రజోపయోగానికితప్ప ఇతర ఉద్దేశ్యాలకు వాడుకునే యజమానుల స్వేచ్ఛని చివరికి స్పష్టమవుతున్నది" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

పత్రికా రచయితలే గుత్తాధిపత్యాన్ని అరికట్టాలి

గొప్పఆర్థికశక్తులంటూ ఉన్నాయి. అని కొన్ని పత్రికల్ని కంట్రోలు చేస్తున్నాయి అని అన్నారాయన.

"వారు తమ ఆధిపత్యాన్ని సాధారణంగా వాడినట్లుపెట్టే విధానంలో వాడుకుంటారని నా భావంకాదు. అయితే అట్టి విధానాన్ని పత్రికా రచయితలు అరికట్టాలని అంటే అదొక విధముగా మంచిదే. కానీ ఈ సమస్యకు అది సంపూర్ణ పరిష్కారం కాజాలదు" అని ఆయన పేర్కొన్నారు.

గొలుసు పత్రికలు అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తాయని నెహ్రూ హెచ్చరిస్తూ ఇవన్నీ నేటి పత్రికలు ఎదుర్కొంటున్న ప్రమాదాలని అన్నారు: నేటి మన జీవితంలో పత్రికలు అత్యంతప్రయోజనకరమైనపాత్ర నిర్వహిస్తున్నాయని అన్నారు.

ఉదయం పత్రిక రానిచో, తన చుట్టూ మరియు ప్రపంచంలో యేమి జరుగుతున్నదో తెలుసుకోవడం చాలా కష్టం కాగలదని నెహ్రూ చెప్పారు.

ఒకవంక మంచి వార్తలు ఇస్తున్నప్పటికీ, వాల్తా పత్రికలు కొంత అసాధారణమైనట్టి-ఉద్రేకపర్చే విషయాలను కూడా ప్రచురిస్తున్నాయని అన్నారు.

అభివృద్ధికృషిని తెలియచేయాలి

అయితే, ఇండియావంటి దేశంలో వార్తాపత్రికలలో అత్యధిక భాగము వార్తలు దేశంలో జరుగుతున్న అభివృద్ధి కృషిని గురించి ప్రస్తావించాలనీ, దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏమి జరుగుతున్నదో ప్రజల దృష్టిని ఆకర్షించాలనీ, విద్యాభివృద్ధివల్ల ముఖ్యంగా స్త్రీ విద్య- వల్ల ప్రజా జీవితంలో ఎంతటి మహత్తరమార్పులు సంభవిస్తున్నాయో తెలియజేయాలనీ ప్రధాని నెహ్రూ అన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యం

ఇండియా శరవేగంతో సాధిస్తున్న పారిశ్రామికాభివృద్ధి గురించి పత్రికలు వార్తలు సేకరించి, వాఖ్యానించడం శ్రేయస్కరమనీ ఆయన అన్నారు. మొత్తం మీద అదే జరుగడము లేదనీ, అత్యధిక భాగం వార్తలు పెద్ద పెద్ద నగరాల్లో సంభవిస్తున్న వాటికే ప్రాముఖ్యతమవుతున్నాయనీ, దేశవ్యాప్తముగా జరుగుతున్న కృషిపై వార్తలు రావడంలేదనీ నెహ్రూ అన్నారు.

(వివరి పేజి చూడుడు)



ఈ మధ్య కర్నూలు జిల్లాను పర్యటించినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టును ఈ నెల 24 వ తేదీనసందర్శించారు.

పరిపాలనలో సమర్థత ప్రజల ఇబ్బందుల నివారణ

రాష్ట్రాల హోం మంత్రులతో శ్రీ నందా సంప్రదించే అవకాశం

న్యూఢిల్లీ, డిసెం 26

ప్రజల ఇబ్బందులను తొలగించడానికి జిల్లాలలో పరిపాలన సమర్థమంతంగా సాగటానికి తగు ప్రతిపాదనల చేయుమనిశనివారం నాడు ఇక్కడ సమావేశమయ్యే రాష్ట్రాల హోం మంత్రులను కేంద్ర హోంమంత్రిగుల్జారీలాల్ నందా కోరగలడని తెలుస్తున్నది.

ప్రభుత్వ ఉద్యోగుల అవినీతినేరాల దర్యాప్తు కేంద్రం విజిలెన్స్ కమిషనుకువలె రాష్ట్రాలలో గూడా ఇట్టి సంస్థలఏర్పాటుకు పరిపాలనలోసంస్కరణల ప్రవేశపెట్టడానికి అనువగువ్యవస్థను ఏర్పాటు చేయడానికిగూడా శ్రీ నందా రాష్ట్రాల హోంమంత్రులతో చర్చిస్తారు.

శ్రీ నందా ఈ మధ్య జిల్లాలలో పరిపాలనను అభివృద్ధి పరచడానికి తగు సూచనల చేశారు. ప్రజల ఇబ్బందులు మరియు డిమాండ్ల పరిశీలనకు అధికారుల కమిటీ ఒకటి అనధికారుల కమిటీ ఒకటి ఏర్పాటు చేయాలని వీరు ప్రతిపాదించారు. అనధికారుల కమిటి ప్రజల ఇబ్బందులు ఫిర్యాదులను తొలుత పరిశీలించి వానిపై తగుచర్య తీసుకోవడానికి అధికారుల కమిటీకి నివేదిస్తుంది. ఈ రెండు కమిటీలు అప్పుడప్పుడు సమష్టి సమావేశాల జరుపుతాయి.

ఇప్పట్లో కృశ్చేవ్ ఇండియా రాడు

న్యూఢిల్లీ, డిసెం 26

ఈ శీతాకాలంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ భారతదేశాన్ని సందర్శించే అవకాశంలేదని విదేశవ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి నేడు తెలిపారు.

అడ్డె-కొనుగోలు పద్ధతిలో దిగుమతిచేసిన యంత్రాలు

న్యూఢిల్లీ, డిసెం 26

విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న యంత్రాలను అడ్డె-కొనుగోలు పద్ధతిలో లఘుపరిశ్రమలకు సరఫరా చేస్తేందుకు జాతీయ లఘు పారిశ్రామిక సంస్థలఘుపారిశ్రామికసంస్థలవద్దనుంచి దరఖాస్తు స్వీకరిస్తామనీ, కాని యీ సంస్థకు కేటాయించిన విదేశమారక దవ్యం వనరులు పూర్తిగా ఖర్చయినందున, యిక్కడైన పరిస్థితి చక్కబడే వరకూ లఘుపరిశ్రమల దరఖాస్తులను సిఫార్సుచేస్తూ పంపవలదని రాష్ట్రాల పారిశ్రామికశాఖ డైరెక్టరు కార్యాలయాలను కోరడమయిందనీ,యీ సంస్థకు విదేశ మారక ద్రవ్యం వనరులు సమకూరిన వెంటనే లఘు పారిశ్రామిక సంస్థలకూ, రాష్ట్రాల పారిశ్రామిక శాఖల డైరెక్టర్లకూ తెలియజేయడమవుతుందనీ ఆ సంస్థ ఒక పత్రికా ప్రకటన జారీచేసింది.

కొత్త రకం బైస్కిల్

న్యూఢిల్లీ, డిసెం 26

హాలెండులోని ఒక సైకిల్ కంపెనీవారు కొత్తరకం బైస్కిల్‌ను ప్రవేశపెట్టారు. ఇది మామూలుసైకిలుకంటే చిన్నది. కారు వెనక డిక్కీలోను లేదా కారులోపల రెండు సీట్లు మధ్య వుంచి దీనిని తీసుకపోవచ్చు. వెనక చక్రము కారుకు మూడు చక్రాలు చిన్నదిగా వుంటుంది. హాండిల్ బార్ ముందువైపు నకువంపుతిరిగి సీటుకువక్కగావస్తుంది. సీటు మీద కూర్చుని, ప్రక్కనేవున్న హాండిల్స్‌ను పట్టుకోవలసి వుంటుంది. లౌకధరకు లభించే ఈ బైస్కిల్‌ను పిన్నలు, పెద్దలు సులభంగా తొక్కవచ్చు. ఇండ్లలో సులభముగా దీనిని దాచుకోవచ్చు.

టర్కీ—పై భద్రతా సంఘానికి ఫిర్యాదు

సైప్రస్ వాయుపరిధిని టర్కీ విమానాలు ఉల్లంఘించినట్లు రక్షణ శాఖ ప్రకటన

నికోసియా, డిసెంబర్ 26

సైప్రస్ వాయు పరిధిని టర్కిష్‌విమానాలు ఉల్లంఘిస్తున్నందున ఈ విషయం తాము ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘానికి ఫిర్యాదు చేయగలమని గత రాత్రి ప్రకటించబడింది. సైప్రస్‌పై మూడు టర్కిష్ యుద్ధ విమానాలు ఎగిరిన పిమ్మట ఈ ప్రకటన వెలువడింది.

సైప్రస్‌లో గ్రీకు - టర్కిష్ విభాగాలమధ్య కలహాలు ప్రబలినసమస్యపై అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ రెండుమూడుసార్లు అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి డీన్‌రస్క్‌తో చర్చించారు. సైప్రస్‌లో 1700మంది అమెరికన్ పౌరులున్నారనీ కాగా అక్కడి పరిస్థితిపట్ల అమెరికా ఆందోళన చెందుతున్నదనీ జాన్సన్ అన్నాడు. క్రిస్మస్ సెలవులకు జాన్సన్ టెక్సాస్‌లోని జాన్సన్ సిటీలో నివసిస్తున్నాడు.

సైప్రస్ రక్షణ మంత్రి డిమాస్ ఓరెక్ గతరాత్రి ఒక ప్రకటన చేస్తూ నాల్గురినాల సైప్రస్ కలహాల్లో 100 నుండి 200 మంది వరకూ చనిపోయినట్లు తెలియజేశారు.

నేటినుండి సైప్రస్‌లో కలహం విరమణ ఒప్పందం అమలుజరుగుతున్నది. దీనిని పర్యవేక్షించడానికి నిపుణులకు ఆదేశాలు లభించినవి.

సైప్రస్‌లోని గ్రీకు, బ్రిటిష్, టర్కిష్ దళాలన్నిటినీ ఏకముచేసి నిటిష్ ఆధిపత్యాన నడిపించాలని గ్రీకు ప్రభుత్వము ప్రతిపాదించినట్లు ఏథెన్స్ నగరంలో ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

పరిస్థితుల్ని అదుపులో ఉంచడానికి మూడు రాజ్యాలూ తీసుకొనే చర్యలను, చేసే కృషినీ అమెరికా బలపరుస్తుందని గతరాత్రి వాషింగ్టన్‌లో ఒక ప్రకటన జరిగింది.

ఘానా అధ్యక్షుని శ్రీ సెతల్వాడ్ ఆక్షేపణ

ఘానా ప్రధానన్యాయమూర్తి బర్తరఫ్ ఉదంతం

న్యూఢిల్లీ, డిసెం 26

ఘానా ప్రధాన న్యాయమూర్తిని బర్తరఫ్ చేసినందున తన తీవ్ర విచారాన్ని వ్యక్తంచేస్తూ భారతీయ న్యాయవేత్తల సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. సి. సెతల్వాడ్ ఘానా అధ్యక్షుడు డా. క్వామే న్క్రుమాకు కేబుల్ పంపారు.

దమననీతినుండి సమాజాన్ని పరిరక్షించగలది స్వేచ్ఛా పూర్వకమైన న్యాయ విభాగమేనని ఎట్టి న్యాయస్థానపు తీర్పునైనా ఘానా అధ్యక్షుడు తోసివేయగల అధికారాన్ని పొందడం కూడా ఆక్షేపణీయమనీ ఇటువంటి అధికార వల్ల ఆఫ్రికా ప్రగతి ప్రజాస్వామ్యం దెబ్బతింటాయనీ శ్రీ సెతల్వాడ్ వ్రాశారు.

1962 ఆగస్టులో ఒక బాంబు ప్రయోగం జరిగి ఘానా అధ్యక్షుడు గాయపడ్డాడు. ఐదుగురిపై దేశద్రోహ నేరం ఆరోపించబడింది. ఘానా ప్రధాన న్యాయమూర్తి వారిలో ఇద్దర్ని శిక్షించి ముగ్గుర్ని విడుదల చేశారు దానిపై ఘానా అధ్యక్షుడు ఆ ముగ్గురిని విడుదల చేయించకపోగా ఘానా ప్రధాన న్యాయమూర్తినే బర్తరఫ్ చేశాడు.

దేశంలో సహకార వ్యవసాయ ప్రగతి

41వేలరైతులచే 2వేలసంఘాల స్థాపన

న్యూఢిల్లీ, డిసెం 26

దేశంలో 2,063 సహకార వ్యవసాయ సంఘాలు పనిచేస్తున్నాయనీ, వాటిలో 1049 నమూనాగా ఎంచుకున్న ప్రాంతాలలోనూ, మిగిలినవి యితర ప్రాంతాలలోనూ వున్నాయనీ తాజాగా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది- సుమారు 41,000మంది రైతులు సహకార వ్యవసాయ సంఘాల స్థాపనకు 2.6 లక్షల ఎకరాల భూమిని సమీకరించారు.

నమూనాగా ఎంచుకున్న ప్రాంతాలలో సహకార వ్యవసాయ సంఘాలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికం యితర ప్రాంతాలలో సహకార వ్యవసాయ సంఘాలు మహారాష్ట్రంలో అత్యధికం. ఢిల్లీ యూనియన్ ప్రాంతంలో 9, మణిపూర్‌లో 10 సహకార వ్యవసాయ సంఘాలున్నాయి.

సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తున్నది. వాటా మూలధనం, మేనేజిమెంటు ఖర్చుల కోసం ఒక్కొక్క సహకారవ్యవసాయ సంఘం మొత్తం రు. 12,000లు పొందేందుకు అవకాశమున్నది

సిబ్బందికి శిక్షణ యివ్వడానికి పన్నెండు రాష్ట్రాల లోని విస్తరణ కృషి కేంద్రాలలో సహకార వ్యవసాయ శాఖలు శిక్షణ యిస్తున్నారు. గ్రామ స్థాయి కార్యకర్తలకు పునశ్చరణ కోర్సులూ, గ్రామ ప్రజలకు పరిశీలక శిబిరాలు నిర్వహిస్తున్నాయి: ప్రభుత్వ బంజరు భూములూ, యిటీవలే పునరుద్ధరించిన భూములు, భూకమతాలపై పరిమితులు నిర్ణయించడం ఫలితంగా మిగిలిపోయిన భూమి సహకార వ్యవసాయ సంఘాలకు ఇవ్వాలని జాతీయ సహకార వ్యవసాయ సంఘాలకు యివ్వాలని జాతీయ సహకార వ్యవసాయ సంస్థ సిఫార్సు మేరకు కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు కోరింది.

లాక్మోనియా నౌకా ప్రమాదంలో మృతుల సంఖ్య 89

మరో 42 మంది కానరానడం లేదట

లండన్, డిసెం 26

గ్రీకు నౌక "లాక్మోనియా" అగ్నిప్రమాదంలో బ్రతికి బైటపడిన వారు 898 మంది అని తాజా ప్రకటన వల్ల తెలుస్తున్నది. మొత్తం ఆ నౌక మీద 1027 మంది ఉన్నారట.

కాగా 89 మంది చనిపోయారనీ, 42 మంది కానరావడ లేదనీ తెలుస్తున్నది.

ఇంగ్లాండులో జరిగే క్రికెట్ టెస్టు పోటీలు

న్యూఢిల్లీ, డిసెం 26

ఇంగ్లాండులోజరిగే మొదటి రెండు టెస్టు మ్యాచ్‌లలో భారత క్రికెట్ జట్టుకు నవాబ్ పటౌడి నాయకత్వం వహిస్తారు. మొదటి టెస్టు మ్యాచి మద్రాసులో జనవరి 10నుండి, రెండవ టెస్టు మ్యాచి బొంబాయిలో జనవరి 21 నుంచి జరుగుతుంది.

రు. 8250 చోరీ

హైద్రాబాద్, డిసెం 26

కరీంనగరు జిల్లా పెద్దపల్లికి సమీపం లోగల రామగుండంలో విశ్వనాథం అనునాతని ఇంటిలో 21నచోరీజరిగి రు.8250 విలువగల ఆస్తి అపహరించబడినది. కొందరు వ్యక్తులు ఇటీ కప్పురేకుల తొలగించి బంగారం, వెండి ఆభరణాలు దొంగిలించారట.

మన రక్షణ కృషి నిరంతరంగా కొనసాగాలి

ప్రజలు ఎక్కువ త్యాగాలు చేయడం అవసరమని శ్రీచ్యవన్ ఉద్బోధ

ఎర్నాకులం, డిసెం 26

గత సంవత్సరం చైనాదురాక్రమణ జరిపిన తర్వాత "దేశ రక్షణ" జాతి ప్రధాన సమస్యలలో ఒకటయినదని, మనరక్షణ శక్తి పెంపుదలకు నిరంతరంగా దీర్ఘకాల కృషి అవసరమని ప్రజలు యిందుకుగాను యెక్కువ త్యాగాల చేయాలని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ఇక్కడ పేర్కొన్నారు.

ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో కేవలం రక్షణనిధికాను విరాళాలు లేక పెంచి, బంగారాన్ని యివ్వడం వల్లనే చాలదని ఆ తటితోమనబాధ్యతలు తీరిపోవని ప్రజలు దేశరక్షణ ఆవశ్యకతను గ్రహించి అందుకు ప్రభుత్వానికి సాయపడకుండా తోడ్పడాలని తమ బాధ్యతల గుర్తించాలని రక్షణ మంత్రి కోరారు.

ఎర్నాకులం మున్సిపల్ కౌన్సిల్ నేటిసాయంత్రం రక్షణమంత్రికి పౌర సన్మాన పత్రాన్ని సమర్పించగా శ్రీ చ్యవన్ దానికి సమాధానమిస్తూ పై విధంగా తెలిపారు.

విజయవాడ మున్సిపాల్టీకి ఎల్. ఐ. సి. ఋణం

స్వీకరించడానికి పురపాలక సంఘ నిర్ణయం

(మా విలేఖరి)

విజయవాడ, డిసెంబరు 26

జీవిత భీమాకార్పొరేషన్ తెలియజేసినపరతులను ఆమోదించి భూగర్భ మురుగు నీటిపారుదల పథకాలను అమలు జరపడానికి రూ. 50 లక్షలు అప్పును స్వీకరించడానికి విజయవాడ పురపాలక సంఘం ఈనెల 21న జరిగిన సమావేశంలో నిర్ణయించినది. ఈసమావేశానికి చైర్‌మన్ శ్రీ ఎస్. ఎం. వి. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు. 36 మంది సభ్యులకు 25 మంది ఈ సభకు వచ్చారు.

ఈనెల 30న సంపూర్ణ చంద్రగ్రహణం

న్యూఢిల్లీ, డిసెం 26

ఈనెల 30వ తేదీ సోమవారంనాటి సాయంత్రం సంపూర్ణ చంద్రగ్రహణం పడుతుంది.

గ్రహణంపట్టు భారతదేశంలో కనిపించదు. పూర్ణచంద్రగ్రహణం విడుపు భారతదేశపు తూర్పు ప్రాంతాలలో చంద్రోదయానంతరం కనిపిస్తుంది. సాధారణ విడుపు పశ్చిమ ప్రాంతాలలో తప్ప తక్కిన అన్ని ప్రాంతాలలోనూ కనిపిస్తుంది.

గ్రహణ సమయ వివరాలివి:-

గ్రహణపట్టు మధ్యాహ్నం 2-54 గం, సంపూర్ణ గ్రహణం ఆరంభం 3-57 గం, గ్రహణం మధ్యకాలం సాయంత్రం 4-37 గం, సంపూర్ణ గ్రహణం విడుపు 5-16 గం, సాధారణ విడుపు 6-19 గం, గ్రహణకాలం 3 గంటల 25 ని, సంపూర్ణ గ్రహణం పట్టుకాలం గంటా 19 నిముషాలు.

గ్రహణం పట్టు ఈశాన్య ఆసియా, అట్లాంటికు మహాసముద్ర వాయవ్య ప్రాంతం ఉత్తరఅమెరికా, దక్షిణఅమెరికా వాయవ్య ప్రాంతం పసిఫికుమహాసముద్ర ప్రాంతం, తూర్పుఆస్ట్రేలియా ఆర్కిటికు ప్రాంతాలలో కనిపిస్తుంది.

గ్రహణం విడుపు ఆసియా సైబీరియా ప్రాంతంలోతప్ప, హిందూమహాసముద్రం తూర్పుప్రాంతం, ఐరోపాలో ఈశాన్య ప్రాంతం, ఉత్తర అమెరికా -తూర్పుతీరంలోతప్ప- పసిఫికు మహాసముద్రప్రాంతం -ఆగ్నేయప్రాంతంలో తప్ప- ఆస్ట్రేలియా, ఆర్కిటికు ప్రాంతంలో కనిపిస్తుంది. ఈనెల 30వ తేదీన హైదరాబాదులో 5 గం. 52 ని.లకు చంద్రోదయమవుతుంది. గ్రహణం విడుపు చంద్రోదయానంతరం కనిపిస్తుంది. భారతదేశంలో తూర్పు ప్రాంతంలో అంటే త్రిపురా, పడిపూరు, పశ్చిమబెంగాలు, బీహారు ప్రాంతం, పాట్నా, ఒరిస్సా -కటకు, భువనేశ్వరు, ఉత్తరప్రదేశ్ -వారణాసి- లలో సంపూర్ణ చంద్రగ్రహణం విడుపు సాధారణ విడుపుగూడా కనిపిస్తాయి.

67 వేల కేంద్ర ఉద్యోగులకు లాభం

మద్రాస్‌నగర స్థాయి పెరుగుదలవల్ల

మద్రాస్, డిసెం 26

మద్రాస్‌ను ఏతరగతి నగరంగా చేయడంవల్ల 67 వేల కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు కరువుభత్యం హెచ్చిలాభం కలుగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు.

బొంబాయినుండి వీరు కొద్దిసేపు ఉండిపోవడానికై నేటిమధ్యాహ్నము ఇక్కడికివచ్చారు. జీవితావసర వస్తువుల ధరలు దినదినం పెరుగుతున్నందున ధరల అదుపుచేయడానికై మీరేం చెప్పుతారనగా ధరల కంట్రోలు వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని కేంద్రం ఈ విషయము చేయగలిగింది చాలా కొద్దేనని అన్నారు.

అగ్ని ప్రమాదంలో 50 ఇళ్లు దగ్ధం

తాడేపల్లిగూడెం, డిసెం 26

ఇక్కడికి ఆరుమైళ్ళ దూరంలోగల పిప్పర హరిజనవాడలో సోమవారం నాడు అగ్నిప్రమాదం సంభవించిన ఫలితంగా 50 ఇళ్ళు దగ్ధమైనవి. కొందరికి గాయాలు తగిలినవి. అంతే కాకుండా 80 సంచుల ధాన్యంకూడా భస్మీభూతమైనది.

నార్వేలో భారత రాయబారి

న్యూఢిల్లీ, డిసెం 26

ఇండోనీషియాలో ప్రస్తుత భారత రాయబారిగాఉన్న అప్పాసాహెబ్ బాలాసాహెబ్‌సంత్ నార్వేలో భారత రాయబారిగా నియమింపబడినారు.

యువతి మానభంగం కేసు

పోలీసులచే 20 మంది అరెస్టు

హైద్రాబాదు, డిసెం 26

నల్లగొండజిల్లా, మిర్యాలగూడెపు జె. శాయిలు అనునాతడు వెకులు భార్య మారమ్మను చెరచాడని రెండు వర్గాలవారు కొట్టుకొనగా కొందరికి స్వల్పగాయాలు తగిలినవి.

వెకులు తనభార్యమారమ్మను చెరచాడని జె. శాయిలును కొట్టాడని, ఈ ఇద్దరు పోలీసుకు ఫిర్యాదుచేసుకున్నారని ఇక్కడికి సమాచారమందింది.

డిసెంబర్ 22 వ తేదీ రెండువర్గాలవారు కొట్టుకొనగా పోలీసులుజోక్యం కలిగించుకొని చెదరగొట్టారు. ఈసంఘటన సందర్భంగా పోలీసులు 20మందిని అరెస్టుచేసి ఏడురోజులు తమకస్టడీలో ఉంచుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకై సాయుధ రిజర్వుపోలీసు ఉంచబడినది.

(ఎ. ఎన్. ఎస్.)

క్రిస్మస్ శాంతినిచ్చే పండుగ

పోపు పాల్ వివరణ

వాటికన్, డిసెం 26

పోపు పాల్ క్రిస్మస్ పండుగ సందర్భంగా నేడిచ్చిన దీవెనలలో క్రిస్మస్ శాంతిపండుగ అని ఇది అందరి ఆత్మల శాంతితో నింపివేస్తుందని అన్నారు.

ఈ శాంతి సోమరితనం వల్ల వచ్చే శాంతికాదని ఉత్తమ ఫలితాలను పోగొట్టాసాధ్యాన్ని ఇచ్చే శాంతిఅని అన్నిజాతి లక్ష్య శాంతి సంబంధాల నలకొల్పగలదని అన్నారు.

దివాన్ దేవిడి వద్ద

29-12-68 ఆదివారం

ఉ॥ 10-0 గం॥ వేలం

ఫియట్ మరియు ప్లిమౌత్ మోటార్ కార్లు మరియు నిజామ్స్ ప్రయివేట్ ఎస్టేట్ ఇతర వస్తువులు మిలిటరీ బ్యారక్స్ యొక్క వస్తువులు రంగూన్ టేక్‌వుడ్ ఫర్నీచరు, వాసములు తలుపులు, కిటికీలు, మంగళూరు కవేలీలు, పాకాడ్ రాళ్ళు, వందలాది కరుగేటెడ్ ఇంక్ షీట్లు, ఇనుపకమ్ములు, గడ్డర్లు, నిర్మాణపు వస్తువులు ఫర్నిచర్, కార్పెట్, డ్యూరీలు, సైకిళ్ళు ఉపయోగించిన ఫర్నిచర్ గృహాలంకరణ వస్తువులు.

డిశంబర్ 28 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్,

ఆక్షనీర్స్

ఫోన్: 44111.

నెర్వొటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకున్నూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔన్సుల సీసా రు. 5-75

పోస్టేజి రు. 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2

కండల నొప్పులు పోగొట్టుకోండి ఇదిగో

అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి ఉండటంచేత ఒకే సీసా నెలల పాటు వస్తుంది. 70 ఏళ్ళ పేరు గడించిన అమృతాంజన్ దెబ్బలకు, తలనొప్పికి, గుండె జబుకు, ఇతర బాధలు, జబుబులు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, నిత్యజీవితంలో తాపత్రయాలు నొప్పులను, జబుబులను ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్టపెట్టెలో వస్తుంది. సీసా 'అలూ'కాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు బొంబాయి . కలకత్తా - ఢిల్లీ

JWT/AM/2332

శోభకృత్ నామ సం॥ పుష్య శు॥ ద్వాదశి రా 2-29 భరణి ప 11-20 రా ప 10-6 మొ: 11-32 వరకు

వైష్ణవ ఏకాదశి

(శాలివాహన శకము: 6-10-1885)

27-12-1968 శుక్రవారము

"ప్రకృతి పరతయు గురుభక్తి యు మతిఁగల వొక కొంత కొంత మన్నింపఁగఁ జాతత గలిగెనేని నా కొనఁగుత దీయా లోకనఁబగు తెఱంగు కృష్ణన్.

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 డిసెంబరు 1968

శుక్ర వారము

విశ్వ విద్యాలయాల చట్టాలు

—(o)—

విశ్వ విద్యాలయాల చట్టాలలో కొన్ని సవరణలు చేయవలెనను ఉద్దేశ్యము ప్రభుత్వానికి ఉన్నట్లు యిటీవల వెలువడిన కొన్ని ప్రకటనల వలన తెలియుచున్నది. శాసనసభలో ముఖ్య మంత్రి గారు మాట్లాడుచు ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయమును పేర్కొని అవసరమయినచో ఆ విశ్వ విద్యాలయ చట్టమును సవరించుటకు గూడ తాము సిద్ధమేనని తెలిపియుండిరి. ఆ విశ్వ విద్యాలయ పరిస్థితులేమో మాకు సరిగా తెలియవు. అందుచేత ఆవిషయమైమేము యెటువంటి వ్యాఖ్యానము చేయదలుచుకోలేదు. దాని తరువాత విద్యా మంత్రి గారు మరొకచోట ప్రసంగించుచు విశ్వ విద్యాలయాలలో ప్రజాస్వామిక సాంప్రదాయాలను ప్రవేశ పెట్టవలెనని చెప్పి, ఉపాధ్యక్షులు యెన్నిక అగునట్లుగా చట్టమును సవరించదలచినట్లు వెల్లడి చేసినారు. ఈమధ్య జరిగిన మరొక విశ్వ విద్యాలయపు సెనెట్ సమావేశములో కొంత గాలి దుమారము విద్యా మంత్రి గారి అధ్యక్షతలోనే లేచినట్లు తెలియు చున్నది.

ఈ సందర్భములో మేము యే పక్షమును సమర్థించుటకు గాని, వ్యతిరేకించుటకు గాని ఉద్దేశించుటలేదు. ప్రభుత్వ అభిప్రాయాలు సరియైనవని కావని ఉద్ఘాటించుటకు గూడ మేము ఉద్దేశించుట లేదు. నిజానికి ఆ విశ్వ విద్యాలయాలలోని పరిస్థితులను గూర్చిన సమాచారము మా ఎదుట యేమియును లేదు. ప్రస్తుత ము మేము చర్చించదలచుకొన్న సమస్య ఒక్కటియే. ఆ సమస్య విశ్వ విద్యాలయాల చట్టాలకు సంబంధించినది. ముఖ్య మంత్రి గారి ప్రకటనలో ప్రభుత్వము ఉద్దేశించిన సవరణ స్వరూపము స్పష్టము కాలేదు. కాని విద్యామంత్రి గారు మాత్రము విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుని యెన్నిక సమస్యను స్పష్టముగా నిర్దేశించినారు కావున మా వ్యాఖ్యానము యీసమస్యవరకే పరిమితము చేయుట జరుగుచున్నది.

కొన్ని సంవత్సరాల క్రింద విశ్వ విద్యాలయాలలో ఉపాధ్యక్షుని యెన్నికకు అవకాశము ఉండినది. కాని యీ ఎన్నిక పద్ధతి సరియైనది కాదని అప్పటి పరిణామాలు స్పష్టము చేసినవి. అప్పుడు భారత ప్రభుత్వము ప్రస్తుత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ గారి అధ్యక్షతన నియమించిన సంఘము ఉపాధ్యక్షుని ఎన్నిక పద్ధతి సరియైనది కాదని ప్రభుత్వానికి సూచించినది. రాధాకృష్ణ కమిషన్ సూచన ప్రకారము యీ యెన్నిక పద్ధతి అనేక విశ్వ విద్యాలయాల నుండి తొలగించబడినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గూడ రాష్ట్రము ఏర్పాటైన తొలి సంవత్సరాలలోనే ఒక సంఘమును నియమించి మూడు విశ్వ విద్యాలయాలకు ఇంచుమించుగా ఒకేవిధమైన చట్టములను శాసనసభ చేత ఆమోదింపచేసినది, ఇంత తొందరలో తిరిగి ఆచట్టములను సవరించుట సరియైన పద్ధతి కాదు. ఎక్కడనో యే మో జరిగినదని బాగుగా యోచించి చేసిన చట్టాలను సవరణ చేయు ఉద్దేశ్యము అంతమంచిదికాదు. ఒకవేళ ప్రభుత్వము యేవైనసవరణలను ప్రవేశపెట్ట దలచినచో అఖిల భారత స్థాయి కలిగిన విద్యావేత్తల సంఘము నొకదానిని నియమించి ఉద్దేశించిన సవరణలను గూర్చి ఆ సంఘము యొక్క అభిప్రాయాలను గ్రహించుట ఉత్తమ పద్ధతి.

అధిక జీతాలిచ్చి ఇతర ఉద్యోగాలకు యత్నించరాదు

శాస్త్రజ్ఞులకు, ఇంజినీయర్లకు రైల్వే ఉపమంత్రి షానవాజ్ ఖాన్ హితవు

న్యూఢిల్లీ, డిసెం 26

ఇంజినీర్లు, శాస్త్రజ్ఞులు అధిక వేతనాలు లభ్యమయ్యే ఇతర ఉద్యోగాలకు ప్రయత్నించే తత్వానికి స్వస్తి చెప్పి, దేశానికి హృదయపూర్వకంగా సేవచేయాలని కేంద్ర డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ విజ్ఞప్తి చేశారు.

ఛార్టర్డ్ ఇంజినీయర్ సంస్థ వార్షిక సమావేశానికి శ్రీ ఖాన్ అధ్యక్షత వహిస్తూ ఎక్కువ జీతాలిచ్చే సాంకేతికేతరమైనట్టి ఉద్యోగాలకోసం కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఇంజినీయర్లు, శాస్త్రజ్ఞులు మరియు ఇతర సాంకేతికసిబ్బంది ప్రయత్నించడం తాను ఎరుగుదునని అన్నారు. దేశప్రయోజనాల దృష్ట్యా, ఇట్టి వైఖరిని అరికట్టవల్సిఉందనీ, సాంకేతిక సిబ్బంది మరోవైపు తమ దృష్టి మళ్ళించకుండా పరిస్థితుల కలిపించాలని ఆయన అన్నారు.

సౌభాగ్యవంతమైన భారతదేశ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో దేశంలోని ఇంజినీర్లు, శాస్త్రజ్ఞుల పాత్ర ప్రముఖమైనదని ఆయన అన్నారు. దేశార్థిక సాంఘికాభివృద్ధిశాస్త్ర, సాంకేతికాభివృద్ధిపై ఆధారపడి ఉందన్నారు.

రైల్వేలోని ఇంజినీయర్ల సాంకేతిక నైపుణ్యానికి తాను గర్విస్తున్నానని శ్రీ ఖాన్ చెప్పారు. వాగన్‌లు, లోకోమోటివ్‌ల విషయంలో దేశం పరిపూర్ణముగా స్వయంసమృద్ధినిసాధించిందన్నారు. ప్రతిసంవత్సరమూ దేశములో 170 లోకోమోటివ్‌లు ఉత్పత్తి అవుతున్నాయనీ, కొద్దిరోజులలో భారతదేశపు ప్రథమ డిజిల్ లోకోమోటివ్ తయారు కాగలదనీ ప్రిఖాన్ తెలియజేశారు. హావురాను డి మఘల్సారై వరకు రైలుమార్గంపై విద్యుదీకరణ చేయబడిందన్నారు.

ఈ సమావేశాన్ని కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రారంభిస్తూ, భారతీయ ఇంజినీయర్ల శక్తి, విజ్ఞానము చాలా చక్కగుంచూసి విదేశ సహకార దారులు ఆశ్చర్యపోయారని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలలో మాదిరిగా వారికి సౌకర్యాలు సమకూర్చితే, భారత ఇంజినీయర్లుబాగా పనిచేయగలరన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరచారు.

"యోగక్షేమ" భవనాలకు ప్రధాని ప్రారంభోత్సవం

జీవితభీమాసంస్థ కృషి ప్రశంస; ఆర్థిక ప్రగతిలో ఎల్.ఐ.సి. మైలురాయిఅని శ్రీమతి విజయలక్ష్మి

బొంబాయి, డిసెం 26

రెండుకోట్ల విలువగల "యోగక్షేమ" భవనాలకు-జీవిత భీమా కార్పొరేషన్ నూతన ప్రధాన కార్యాలయ భవనాలకు ఈవేళ ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతూ ప్రభుత్వరంగంలోని వ్యవస్థలు లక్ష్యాలు సాధించడం లేదన్న విమర్శకు జీవిత భీమా కార్పొరేషన్ జవాబుగా నిలువగలదన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్‌వారు లక్ష్యాలను సాధించడమే కాక అలక్ష్యాలను మించిపోయారని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. దేశములో అత్యధిక ప్రజలకు జీవిత భద్రత సమకూర్చగల జీవితభీమాసంస్థ అభివృద్ధిని ప్రోత్సహించవలసినదేనని శ్రీ నెహ్రూ అన్నారు.

మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ నేటి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

సాధారణ భీమా రంగంలో జీవిత భీమా కార్పొరేషన్ ప్రవేశించుండడాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ ప్రయివేటు సంస్థలతో పోటీకి నిలిచి కార్పొరేషన్ విజయం సాధించగలదనే ఆశిస్తున్నానన్నారు. జీవితభీమాసంస్థ ఒక పెద్ద కుటుంబం వంటిది. ప్రజలందరి సమష్టి కృషి వల్లనే విజయం లభిస్తుంది. ఈ కుటుంబం సులభముగా సంతృప్తిగా మనగలదనే ఆశిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు. ఎల్.ఐ.సి. తన ఉద్యోగుల సంతృప్తిని దృష్టిలో ఉంచుకొని కృషిచేయగలదన్న ఆశాభావాన్ని కూడా వ్యక్తపరిచారు.

టి.టి.కె. ప్రసంగం

కేంద్రార్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి మాట్లాడుతూ ఎల్. ఐ. సి. కృషిని ప్రశంసించారు. కార్పొరేషనులో లోటుపాట్లు లేవనికారు, కొలిదశలో ఏర్పడే కష్టనిష్ఠురాల్ని ఎదుర్కొంటూ లోటుపాట్లు సవరించుకోబడుతాయని ఆయన అన్నారు.

జీవిత భీమా వ్యాపారాన్ని జాతీయము చేస్తున్నప్పుడు ప్రయివేటు కంపెనీలవల్ల లభించే భద్రత లభించదని పలువురు విమర్శించారు. ఇది సరికాదు. కొద్దిపాటి భద్రత నీడలోనిలిస్తే భద్రతరాదు. పెద్ద భద్రత అవసరం. ఆడవారి గొడుగులు చూడముచ్చటగానే ఉంటాయి, కాని వాటివల్ల తలదాచుకోడానికే ఆస్కారం ఉండదు అని శ్రీ టి.టి. కె. చమత్కరించారు. లక్షలాది ప్రజలకు భద్రత కూరుస్తున్న ఈ సంస్థ విశాల సంస్థగా ఉండవలసిందే నన్నారు. ఎల్. ఐ. సి. ద్వారా ప్రజలలో భీమా చైతన్యము ఏర్పడిందనీ మొత్తం ధనం అంతా కార్పొరేషను గుత్తాధికారంలో ఉండకుండా చూడడానికి ఎల్. ఐ. సి. పారిశ్రామికపెట్టుబడి విధానం పనికి వస్తుందనీ శ్రీ టి. టి. కె. అన్నారు.

విజయలక్ష్మి అభిభాషణ

మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రసంగిస్తూ భీమా వ్యాపారం జాతీయం చేయడమువల్ల అధిక సంఖ్యాకులకు మద్దతు లభించిందన్నారు. 15 సంవత్సరాల క్రితము ప్రజలకు ఆర్థిక ప్రగతి సాధనకైవాగ్దానం ఇవ్వబడింది. ఆ వాగ్దానం ఒక్కరోజులో సాధించబడేదికాదు; ఎన్నో సంవత్సరాల కృషి, ఓర్మి, స్థయిర్యం అవసరం. ఈ ఆర్థిక ప్రగతి పథములో ఎల్. ఐ. సి. ఒక మైలురాయి అని శ్రీమతి విజయలక్ష్మి పేర్కొన్నారు.

శ్రీ బి.కె. కౌల్ వివరణ

జీవిత భీమాసంస్థ అధ్యక్షుడు శ్రీ బి.కె. కౌల్ స్వాగతోపన్యాసమిచ్చారు. లక్షలాది ప్రజలకు జీవిత భీమా సౌకర్యాలు కల్పించి కోట్ల కొలది రూపాయలను జీవితభీమాసంస్థ వివిధజాతీయ పునర్నిర్మాణ రంగాల్లో పెట్టుబడి పెట్టిందని ఆయన ప్రస్తావించారు. 245 కంపెనీల్ని ఒకేఒక్క కార్పొరేషనుగా లీనీకరించి భీమా వ్యాపారం జాతీయం చేయడం ప్రజాస్వామ్య దేశాల్లో మరెక్కడా సాగని తొలిప్రయోగ అని శ్రీ కౌల్ అన్నారు.

ప్రభుత్వ రంగములో జీవిత భీమా సంస్థ పెట్టుబడులు 479కోట్ల వరకు ఉన్నాయనీ గృహనిర్మాణ పథకాలకు ఎల్ ఐ సి ఎంతగానో తోడ్పాటు నిస్తున్నదనీ శ్రీ కౌల్ అన్నారు.

పాలసీ హోల్డర్లకు ఒక కొత్త పథకముద్వారా ధనసహాయంచేసి "సొంత ఇల్లు కట్టుకో డి" అనే ఉద్యమాన్ని నడిపి ఎల్. ఐ. సి. దేశములో గృహనిర్మాణాన్ని మరింత అభివృద్ధికి తేవడానికి ఉద్దేశిస్తున్నదని కూడా శ్రీ కౌల్ వెల్లడించారు.

అధునాతన సమాజాన్ని తత్వశాస్త్రం నిర్వచించాలి

పంజాబ్ గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై ఉద్బోధ

చండీగఢ్ డిసెం 26

ప్రపంచంలో సర్వే సర్వత్రా అందరినీ ఆందోళనకు గురిచేస్తున్న అణుయుద్ధ ప్రమాదం, జాతి వర్ణ వివక్షత, దారిద్ర్యం, సంపత్తి పంపిణీలోని వ్యత్యాసాలు మున్నగు సమస్యలను గురించి జాగ్రత్తగా హృదయపూర్వకంగా అధ్యయనం చేయాల్సి దని పంజాబ్ గవర్నర్ శ్రీ పట్టతానుపిళ్ళై నేడు తత్త్వవేత్తలను కోరారు. ఈ సమస్యలకు సమర్థవంతమైన సామాజిక పరిష్కారాన్ని సాధించగల అవకాశం కల్పించినవాడే తత్వశాస్త్రం సార్థకమౌనుందని శ్రీ పట్టంతానుపిళ్ళై అన్నారు.

భారత తత్వవేత్తల మహాసభ 37వ సమ్మేళనాన్ని నేడిక్కడ శ్రీ పట్టంతాను పిళ్ళై ప్రారంభించారు.

భారత జీవన విధానంలో తాత్విక దృక్పథ విడదీయరానిభాగమైపోయిందని శ్రీ పిళ్ళై ప్రస్తావించారు. శంకరులు, రామానుజులు, గౌతమ్, గాంధీజీల రచనలలో సామాజిక ప్రయోజనబద్ధమైనతాత్వికదృక్పథంనిక్షిప్తమై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. మానవ సమాజంపట్ల తత్వవేత్తల బాధ్యత మిక్కిలిమైది. నైతిక సాంఘిక సమస్యలవల్ల భారతీయ తత్వవేత్తలు కద్దపూనాలి అన్ని సంస్కృతులకు, అన్ని తత్వాలకులక్ష్యం ఒక్కటే మానవుల్ని హేతుబద్ధులనుచేసి ప్రపంచ పరిభ్రమణంలోని సత్యాన్ని గ్రహించేట్లు చేయడమే ఆలక్ష్యం అని శ్రీ పట్టంతాను పిళ్ళై అన్నారు.

సరిహద్దుల్లో శత్రువుల్ని ఎదురించి పోరాడవలసిన విలువలను గురించి, పారిశ్రామిక విప్లవీకరణపథములో మానవుని స్థాయిని గురించి నిర్వచించి సులభంగా అవగాహన పరచవలసిన బాధ్యతను తత్వవేత్తలు స్వీకరించాలని శ్రీ పట్టంతానుపిళ్ళై సూచించారు.

అధునాతన సంఘానికి, విజ్ఞాన శాస్త్రానికి, సాంకేతిక ప్రజ్ఞకు సంబంధించినదిగా తత్వశాస్త్రం ప్రయుక్తమయ్యేట్లు ఈ సమ్మేళనం చర్చించాలని శ్రీ పిళ్ళై కోరారు. కేవలంవిభిన్న తత్వశాస్త్రాల చారిత్రక పరిశోధనలకు తత్వశాస్త్రజ్ఞులు తమ శక్తి యుక్తులను సీమితం చేయరాదు. నేటి సాంకేతిక యుగంలో మానవుని ఆధ్యాత్మిక అవసరాల్ని గురించి ఆలోచించాలని అని శ్రీ పిళ్ళై కోరారు.

అందువల్ల సత్వోపరులు కాదలచిన వారందరకూ తత్వశాస్త్రం అవగాహన పరచవలసిన దేనని జాతి జీవనంలో తమ పాత్రను నిర్దిష్టంగా సంపూర్ణముగా నిర్వహించగల వారికి తత్వశాస్త్రము అందుబాటులో ఉండాలనీ శ్రీ పట్టంతాను పిళ్ళై అన్నారు.

క్రీడావేత్త డిసౌజా స్మృతి

పాంజిం, డిసెం 26

ప్రముఖ క్రీడావేత్త, రచయిత, విమర్శకుడు స్వర్గు ఆగ్నెల్ జె. డి. సౌజా (బొంబాయి) ఈ ఉదయం మప్పూకా సమీపానగల తన స్వగ్రామములో మరణించారు. డిసౌజా బొంబాయి నుండి గత మాసంలోనే గోవా చేరారు.

మాంచెస్టర్ జంతు ప్రదర్శనశాల

భారతీయుని కానుక

అయిదు నెలల చిరుత

మాంచెస్టర్, డిసెం 26

అయిదు నెలల చిరుతను మాంచెస్టరులోని పిల్లల వినోదానికి బహుమతిగా జమ్మూ-కాశ్మీరు ప్రభుత్వ అధికారి శ్రీ హరికృష్ణశర్మ ఇచ్చినారు. చిరుతను మాంచెస్టర్ జంతు ప్రదర్శనశాలలో ఉంచినారు శ్రీ శర్మ 1954 నుంచి 1957 వరకూ మాంచెస్టర్‌లో విద్యాభ్యాసం చేసినారు.

ఈ చిరుత 5,500 మైళ్లు విమాన యానంచేసి మాంచెస్టర్‌కు వచ్చినప్పుడు సినిమా స్టార్‌కు ఇచ్చినట్టు స్వాగతం ఇచ్చినారు చాలాఫోటోలు తీసినారు.

శ్రీ నెహ్రూతో గోవా ముఖ్యమంత్రి చర్చలు

బొంబాయి, డిసెంబర్ 26

గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద బందోడ్కర్ గతరాత్రి రాజభవన్‌లో ప్రధాని నెహ్రూను కలిశారు. ఇరువురూ 20 నిమిషాలు సేపు ముచ్చటించుకున్నారు. మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మిపండిట్. కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం సి. చాగ్లా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ హోం మంత్రి శ్రీ డి. ఎస్. దేశాయి కూడా ఈ సమావేశములో పాల్గొన్నారు.

గోవాలో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాల్ని గురించి శ్రీ బందోడ్కర్ శ్రీ నెహ్రూతో చర్చించినట్లు తెలుస్తున్నది. ప్రజాసహకారముతో గోవా అభివృద్ధి సాధించేదుకు అన్ని ప్రతిపక్షాలతో సమరస సంబంధాలు కొనసాగించవలసిందిగా శ్రీ నెహ్రూ శ్రీ బందోడ్కరుకు సలహా ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

సైప్రస్ పరిస్థితిపై బ్రిటన్, గ్రీస్‌ల ఆందోళన

లండన్, డిసెం 26

బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హోం తన క్రిస్మస్ సెలవు విశ్రాంతిని వదులుకొని గతరాత్రి లండన్ వచ్చాడు. సైప్రస్ పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని హోం లండన్‌కు వచ్చాడు. సైప్రస్‌కు సైనిక దళాలు పయనమౌతున్న వార్త లేమీ రాలేదని బ్రిటిష్ రక్షణశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

అయితే బ్రిటిష్ రక్షణశాఖ మంత్రి పీటర్ థార్నీ కాప్టు మాతం లండన్‌కు పిలిపి పంపలేదు.

గ్రీస్ రాకుమారుడు కాన్‌స్టాన్టైన్ గత రాత్రి ఏథెన్స్ నగరములో సైప్రస్ పరిస్థితిని చర్చించడానికి జరిగిన జాతీయ రక్షణ మండలి సమావేశానికి హాజరైనాడు. ఈ సమావేశానంతరం ఏమీ ప్రకటన వెల్వడలేదు. ఈ జాతీయ రక్షణ మండలికి రాజీనామా ఇచ్చిన ప్రధాని పాపాడోపోలో అధ్యక్షుడు.

ప్రతి మహిళా మండలికి ఒక కుట్టు యంత్రం సప్లై

నల్లగొండ జిల్లాపరిషత్ స్థాయీ సంఘం నిర్ణయం

నల్లగొండ, డిసెం 26

నల్లగొండలో మహిళా మరియు శిశుసంక్షేమ కార్యక్రమాల క్రింద జరిగిన అభివృద్ధికర కార్యకలాపాలను జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. లాల్ నల్లగొండ జిల్లా పరిషత్తు మహిళా సంక్షేమ స్థాయి సంఘానికి అధ్యక్షత వహిస్తూ సమీక్షించారు.

కార్యకలాపాలను విస్తృత పరచి యెక్కువ మంది స్త్రీలకు వర్తించే విధముగా ప్రయత్నాలు చేయాలని ఆయన అన్నారు.

తృతీయపంచవర్షప్రణాళికాకార్యక్రమం కింద నల్లగొండలో మహిళా సంక్షేమ శాఖ ప్రారంభించబడింది. పిల్లలకొరకు ప్రి - బేసిక్ తరగతినిర్వహించబడుతున్నది. కుట్టుపని, వంటపనిలో, అల్లడంలో శిక్షణ గరపబడుతున్నది.

గుడపూర్, కొప్పోలి, పెంచికల్‌దిన్నా, రామన్నపేట, మరియు ఆలేరులలో ఐదు వస్త్రాల తయ్యారీ కేంద్రాలు ప్రారంభించబడ్డాయనీ అక్కడ స్త్రీలకు కుట్టడం, అల్లడం, శిక్షణగరపబడుతున్నదని కలెక్టర్ తెలిపారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టువద్ద జిల్లా మహిళల సమావేశం జరిగినదనీ, అందులో మహిళాభ్యుదయానికి పెక్కు సిఫారసులు చేయబడ్డాయనీ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి అన్నారు. ఆ సిఫారసులను స్థాయి సంఘం పరిశీలించినది.

ప్రతి మహిళామండలికి ఒక కుట్టు మిషన్ సమకూర్చడానికి నిర్ణయించబడినది.

చర్మ పరిశ్రమ అభివృద్ధికి డబ్బు కేటాయింపు

నల్లగొండ జిల్లాపరిషత్తు పరిశ్రమల వ్యవహారాల స్థాయీ సంఘానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. లాల్ అధ్యక్షత వహించారు.

చర్మ పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించి నల్లగొండ జిల్లాకు రాష్ట్ర చర్మ పరిశ్రమ బోర్డు రు. 13,300 కేటాయించినదని కలెక్టరు తెలియజేశారు.

వివిధ చర్మ పరిశ్రమ సహకార సంఘాలకుపంపిణీచేసేనిమిత్తంపంచాయతి సమితులన్నింటికీ ఇట్టి నిధులను కేటాయించడానికి స్థాయీసంఘం నిర్ణయించినదని కూడా ఆయన తెలిపారు.

సికింద్రాబాద్ నూలు వర్తకుల సంఘం

సికింద్రాబాదు, డిసెం 26

సికింద్రాబాదు నూలు వర్తకుల సంఘం సమావేశం ఈ నెల 28వ తేదీన శ్రీ టి. కొమరయ్య అధ్యక్షతన జరిగి ఈ దిగువ కార్యవర్గము (1968-64 సంవత్సరమునకు ఎన్నుకొనబడింది.

శ్రీయుతులు యల్. వి. పటేల్ (అధ్యక్షులు), పి. వెంకటేశ్వర్లు (కార్యదర్శి), డి కనకయ్య (కోశాధికారి), డి. సత్యనారాయణ పి. బాబులాల్, పి. వెంకటనర్సయ్య, దత్తుసింగ్, పి. నరసయ్య, పి. నారాయణ.

స్వీయాభివృద్ధికి నాల్గవ తరగతి ఉద్యోగులు కృషిచేయాలి

కలెక్టర్ విద్యాసాగర్ హితవు

విశాఖపట్నం, డిసెం 26

సాంఘిక విద్యా కార్యక్రమాల్ద్వారా మరియు తమ పిల్లలకు విద్య గరపడం ద్వారా స్వీయాభివృద్ధికి నాల్గవతరగతి ఉద్యోగులు కృషిచేయాలని విశాఖపట్నం కలెక్టరు శ్రీ కె విద్యాసాగర్ కోరారు.

నాల్గవతరగతి ఉద్యోగుల సాంస్కృతిక క్లబ్ కార్యక్రమాలను ఆయన అభినందించారు.

జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సమావేశాన్ని ప్రారంభిస్తూ కలెక్టరు పైవిధంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ జగన్నాథరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

డి. ఏ. పది రూపాయలు పెంచాలనీ, జిల్లా, పంచాలలో కాంపెన్సేటరీ అలవెన్సు మంజూరుచేయాలనీ, నాల్గవ తరగతి ఉద్యోగులను ఇంటపనులకు అధికారులు వాడుకోకుండా నిషేధించాలనీ ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ వి, భద్రయ్య స్వాగతోపన్యాసంలో కోరారు. శ్రీమతి విద్యాసాగర్ వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానంచేసారు.

ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలియచేశారు.

సీలేరు ప్రాజెక్టువద్ద జరిగిన నాల్గవ తరగతి ఉద్యోగుల తాలూకా సమావేశానికి వెయ్యిమందికిపైగా హాజరైనారు. 10, 15 ఏళ్లనుండి పనిచేస్తున్న ఉద్యోగులను పెర్మనెంట్ చేయాలని శ్రీ భద్రయ్య ఈసందర్భంలో మాట్లాడుతూ కోరారు.

నర్సిపట్నం వద్ద మరోసమావేశం జరిగినది. తాలూకా ఎస్ బి. ఒ. ల సంఘాధ్యక్షులు శ్రీరామ్మూర్తి అధ్యక్షత వహించారు ఉద్యోగుల ఇక్కట్లగురించి శ్రీ భద్రయ్య, ఇస్మాయిల్, సింహాద్రి మాట్లాడారు.

ఇల్లుకాలి పన్నెండుమంది మృతి

చార్లస్టన్, డిసెం 26

ఇక్కడ ఒక ఇల్లు దగ్ధమై అందు గల పన్నెండుమంది సభ్యులుకలపూర్తి కుటుంబం దగ్ధమైనది.

వీరిలో 9 మంది పిల్లలు ముగ్గురు మనుమలు కలరు.

పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ ఎ. సి.

నెల్లూరు, డిసెం 26

రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నెల్లూరు సమీపానగల ఇందుర్రూరుపేటలోని మదరాజ గూడూరులో నిన్న ఒక ఆసుపత్రికి, ప్రాథమిక పాఠశాలకు, పంచాయత్ భవనాలకు ప్రారంభోత్సవాలు జరిపారు.

శ్రీపాదవారి బొమ్మతో ప్రత్యేక తపాలా బిళ్ళ

గుడివాడ వర్ధంతిసభలో అభ్యర్థన

గుడివాడ, డిసెం 26

పామర్రు భారతి సమితి ఆధ్వర్యమున 22వ తేదీ సాయంత్రం గుడివాడలో శ్రీ లక్ష్మణాచార్ గోపాలకృష్ణశాస్త్రి మేడలో కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి వర్ధంత్యుత్సవం జరిగింది. శ్రీ యస్. వెంకటాచార్యులు సభకు అధ్యక్షత వహించారు. వివిధ గద్యపద్య సందేశములను శ్రీ డి. ఎస్ పాచదివారు.

శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి కార్జునరావు, కోకూరి శ్రీరాములు ప్రశంసాపద్యములను చదివారు.

శ్రీయుతులు మాచిరాజు కృష్ణశర్మ, పి రామమూర్తి, దేవరకొండ సూర్యనారాయణశాస్త్రి గారు శ్రీకృష్ణమూర్తి శాస్త్రిగారి సారస్వత సేవను గూర్చి ప్రశంసించారు.

శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి గారి బొమ్మను పోస్టుబిళ్ళల మీద ప్రచురింపజేయాలని కేంద్ర తపాలా శాఖాధికారులను అభ్యర్థించారు. భారతీ సమితి తరపున శ్రీ దుర్గామల్లి కార్జునరావు వందనసమర్పణ చేశారు.

మహాత్ముని మునిమనుమరాలి బసకు నెహ్రూరాక

బొంబాయి, డిసెం 26

మహాత్మాగాంధీ మునిమనుమరాలు కుమారి మనుబెన్ గాంధి బసకు వెళ్ళి ప్రధాని శ్రీ నెహ్రూ దాదాపు అరగంట కాలం గడిపారు. గాంధీజీకి సంబంధించిన కొన్ని స్మారకవస్తుసామగ్రి నాయన అక్కడ పరిశీలించారు.

మహాత్మాగాంధీ- తనకుమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను కూడా ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న కుమారి మనుబెన్ గాంధి ఇంట చూసినప్పుడాయన కనులు చెమ్మగిల్లాయి.

మహాత్మాగాంధిని న

భారతంలోని పాత్రలు;

ధర్మరాజు వ్యక్తిత్వ విశేషాలు

"అభినవవ్యాస"
శ్రీ బిట్రా ఆంజనేయులు

కవి తన ప్రతిభా విశేషంతో కావ్యాన్ని సృష్టిస్తున్నాడు. అందులో తన జీవిత విశేషం ప్రతిఫలిస్తూ ఉంటుంది. కవికి కనుపించే భూమిమీది చిన్న గడ్డిపోచ మొదలు ఆకాశంలోని గ్రహమండలం వరకు ఉన్న అన్నీ తన కావ్యంలోకి కావలసిన వస్తుసామగ్రియే. కల్పివలె వెలుపలి చూపేకాక, జ్ఞానివలె లోపలి వెలుగును వెతికితెచ్చి తన కవితకు మెరుగులు దిద్దుకుంటాడు. తన కావ్యం అన్ని కాలాలకు, అన్ని భావాలకు సరిపడే బాటలు దిద్దితీరుస్తాడు. మానవుల మనుగడలు, కల్యాణమయంగా గడిపే మార్గం తన కథావస్తువులో కలిపి నిర్మిస్తాడు. దుఃఖమయము, దుర్గమమూ అయిన సంసారంలో ఉండి మానవుడు తడబడికుండా తప్పుతోవలనుండి తప్పించుకునే ఉపాయాలకు సవరిచితం చేస్తాడు. ప్రతి కావ్యానికి ఒక ఉత్తమ కథానాయకుని నిర్మించి ఆ నాయకుని ప్రశాంత ప్రచారాలకు సంచలనం కలిగించడం కొరకు కొన్ని కుతంత్రాలను తోడుజేసి, వారివలన కలిగే వివిధ కష్టాలనుండి నాయకుడు తప్పించుకొని శాంతంగా గమ్యం చేరుకొనటమే కావ్యానికి పరమావధి.

అట్లే వేదవ్యాసమహర్షి వాల్మీకి తర్వాత కవిలోకాని కంతటికీ కన్నాకై సంసారపు సుఖాల్లో దుఃఖాల్లో పడి తమ జీవితాలను గడుపుకొనే సామాన్య అసామాన్య ప్రజాలోకాని కంతటికీ పనికివచ్చేటట్లు అంతర్దృష్టితో వేద వేదాంత శాస్త్రాలన్నిటినీ ఏకం చేసి "భగవద్గీత"అనే మోక్షగ్రంథాన్ని మన కిచ్చినాడు. అందులో ఉన్న "నిష్కామ కర్మాచరణ" అనే అద్భుత ధర్మాన్ని ఆచరణలో పెట్టి నడపటానికి సాధ్యపడుతుందా అని గృహస్థులకు కలిగే సందేహాన్ని తాను కల్పించుకొని మహాభారత మహాకావ్యాన్ని సృష్టించిమానవుల మనుగడలు ఉన్నంతకాలం పనికి వచ్చేటట్లు పరమ శాంతమూర్తిని, పాండుకుమారుని నాయకునిగా సృష్టించి, సర్వాలంకార శోభితుం చేసి నడిపించినాడు తన కవితా సరస్వతిని.

అందు నాయకుడు అయిన ధర్మరాజులోనుండి ఆదర్శ గృహస్థులు తమ జీవితపు పోకడలలో అలవరచుకొనుటకు తగిన మంగళ గుణాలు, నడవడులు నడిపించి చూపించినాడు ఆ మహాకవి. "ధర్మరాజు" అనే పేరులోనే మానవ ధర్మాలు అన్నీ ఇమిడి ఉన్నవి. అతడు మంచి గుణాలకు పునికిపట్టు. చెనటి గుణాలకు చెవపెట్టు. కష్టాలలో కలతపొందని ధైర్యం, నిష్ఠుర శత్రుసంహారంలో నిలకడగల వీర్యం, అసత్యమంటే హడలిపోయే ఋజుస్వభావం కలిగి సత్యాన్ని సాధించిన సమతాబుద్ధి, నిత్యకర్మకలాపాలను నిరయంగా చూస్తూ సత్యలోకాల సంపాదన కొరకు తహతహపడిన తపశ్శాలి.

శతశృంగమనే పర్వతం మీద అరణ్యాలలో విదుషీమణియే కాక వీరనారి కుంతీమహాదేవికి కుమారుడుగా పుట్టినాడు. పుట్టినాడు ఆకాశవాణి "యుధిష్ఠరు" డని పేరు పెట్టింది, అక్కడఉన్న మహామహులైన మునుల చేతులలో లాలింపబడుతూ అన్ని విద్యలూ అభ్యసిస్తూ పెరిగినాడు. తండ్రి పాండురాజు పోయినమీదట పదునారవయేట, మునులు హస్తినాపురానికి తెచ్చి విడిచి వెళ్ళినారు. అక్కడ పెదతండ్రి ధృతరాష్ట్రుని కొడుకులు కౌరవులతో కలసి మెలగుతూ తండ్రిలేని బిడ్డపై, కుత్సిత స్వభావుడు అయిన పెదతండ్రి, కపట ప్రేమతో నడిపే పోషకత్వంతో పెరిగినాడు. చిన్ననాడే ప్రారంభమైన దాయాదులు పెట్టే కష్టాలను ఓర్చుకొన్నాడు. ఆపదలో, ఆనందంలో కూడా చెదరని, బెదరని మనస్సు కలిగి సత్యాన్ని సాధించినాడు, అరవైనాలుగు విద్యలలో ఆరితేరినాడు. దుష్టుడయిన దుర్యోధనుని కుచేష్టలతో కుమిలిపోతూ రాజ్యభోగాలకు దూరమైన వాతావరణంలో మాయమయంగా కట్టించిన లక్కయింట తల్లి, నలుగురు తమ్ములతో కాపురం పెట్టినాడు. ప్రాణాంతకమయిన గొప్ప ఆపదకు గురికావలసిన ఆ యింటినుండి తప్పించుకొని, బ్రతికి ఉన్నారని ప్రజలకు తెలియకుండా తిరుగుతూ ద్రౌపదీదేవి వివాహంతో చివరకు బయటపడినాడు. మరల హస్తినాపురానికి రావింపబడినాడు. తిరిగి భార్య, తల్లి, తమ్ములతో ఇంద్రప్రస్తపురానికి చేరినాడు. అక్కడ మాత్రం తిరవైమూడు సంవత్సరాలు సుఖంగా అర్ధరాజ్య పరిపాలనం చేసినాడు. తన శీలానికి తగినట్లు తెంపులేని దానధర్మాలు, సమారాధనలు సాగించినాడు, ఆయన జీవితంలో ఆనందంగా అనుభవించిన రోజులు అవే. అప్పుడే రాజసూయమనే గొప్ప యజ్ఞం చేసి సిరిసంపదలతో తులతూగినాడు చూపోపని సుయోధనుడు ఆ మహిమలన్నీ చూచి మ్రాన్పడిపోయినాడు. హృదయం కలుషితమైనది. అంత సంపదను అపహరించ సంకల్పించినాడు. వెంటనే హస్తినాపురానికి వెళ్ళి పాండవులను తన ఇంటికి రప్పించినాడు, జూదమాడ ప్రేరేపించినాడు, అప్పుడు ధర్మరాజు "తమ్ముడా! దుర్యోధనా! తిరస్కారము, జూదము రాజనీతికి తగిన పనులు కావు. ధర్మాన్ని రక్షించేవారు ఈ రెండిటినీ విడిచిపెట్టవలె. రాజులకు జూదం విరోధప్రేమ అన్నప్పటికి అది పాపపుపనే కాని మేలుపని కాదు. ప్రేమించిన ధర్మాలకు తపులుదిద్దజూచే దుర్బుద్ధుల పాలకు ప్రాయశ్చిత్తముకూడా లేదు. ధర్మమార్గాలను దాటని మార్కండేయుడులే శాశ్వతముగా నిలువ గలిగినారు. ధర్మపరుడనని నన్ను వారెంతో గౌరవిస్తున్నారు. ఇతరులెవరో అన్యాయముచేసినారని నేను నా ధర్మాన్ని వమ్ముచేస్తానా?అన్నాడు తరువాత భీముడు "అన్నా! ధర్మము ధర్మమని దుర్మార్గులమీద దయచూపటము కూడా ఒక ధర్మమేనా? దుర్మతియైన దుర్యోధనుని పాలకత్వాన్ని ఏవగి చుకుంటున్న ప్రజలు నీ ప్రభుత్వాన్నే ప్రేమిస్తున్నారు. పద, హస్తినాపురానికి వెళదాము" అన్నాడు, ఆ మాటకౌశాంతుడు 'నాయనా భీమన్నా! నీమాటలు బాగున్నవి. ధర్మాన్నీ, న్యాయాన్నీ ఆలోచించి అనుకూలముగానే అన్నావు. కాని నేను పెద్దలంతా ఉన్న ఆసభలో పండ్రెండేండ్లు అరణ్యవాసము, ఒక ఏడు అజ్ఞాతవాసము చేస్తానని సత్యముగా ప్రతిజ్ఞచేసినాను. ఇప్పుడు ఏవో కొన్నికష్టాలు వచ్చినై అని మెరుపు తీగవలె శాశ్వతముకాని ఐశ్వర్యాలకు ఆశపడి సత్యాన్ని వదలవచ్చునంటావా?చెప్పు. ఏది ఎట్టాగయినా సత్యాన్ని మాత్రము వదులుకోలేను. శుభకాలంవస్తుంది ఓర్చుకొని చూస్తూ ఉండు"అని ఇద్దరకు తన సత్యనిష్ఠను చాటిచెప్పినాడు.

(ఇంకా ఉంది)

యూనివర్సిటీల్లో హిందీ బోధనా భాష కావాలి

హిందీ యోగ్యతాపత్రవితరణోత్సవ లో శ్రీ ఎల్.ఎన్. గుప్త ప్రస్తావన

హైదరాబాద్, డిసెం 26

హైదరాబాదు హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు శ్రీపి.వి. రాఘవాచారి (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన హిందీ యోగ్యతా పత్రవితరణోత్సవము ఈ నెల 19వ తేదీన జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీయల్.ఎన్.గుప్త ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రములు నొసగిరి.

మండలి కార్యదర్శి శ్రీ చవాకుల నరసింహమూర్తి స్వాగతం చెబుతూ హైదరాబాదు నగరంలో జరుగుతున్న హిందీ ప్రచార కార్యక్రమాన్ని వివరించారు.

దక్షిణభారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ మాట్లాడుతూ సభ ఆశయాలను, కార్యక్రమాలనుగురించి వివరిస్తూ ప్రాంతీయ భాషల అభివృద్ధితోనే జాతీయభాష వికాసం ఆధారపడి ఉన్నదన్నారు.

అధ్యక్షులు శ్రీ రాఘవాచారి మాట్లాడుతూ "శ్రీగుప్త ఒక సంస్థ లాంటివారనీ వారు విద్యాభివృద్ధికి ఎంతో పనిచేస్తున్నారనీ అలాగే హిందీ అభివృద్ధికి కూడా వారెంతో ప్రోత్సాహ సహకారాల నందిస్తున్నారనీ అంటూ జాతీయభాష విషయంలో వివాదం ఏమాత్రం లేదు, హిందీయే మన జాతీయభాష అని ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్.గుప్త ప్రసంగిస్తూ "మననాయకులు ఎంతో ఆలోచించి మన జాతీయ భాషగా హిందీని ఏనాడో నిర్ణయించి హిందీ వ్యాప్తికి ఎంతో కృషిచేసి అనేక హిందీ ప్రచార సంస్థలను ఏర్పరచి హిందీ నెంతో వ్యాప్తిలోనికి తీసుకువచ్చారు.యూనివర్సిటీలలో హిందీ క్రమేపీ బోధనా భాషగా రావాలి. ప్రాంతీయ భాషలను ఇంకా ఎంతో అభివృద్ధి చేసుకోవాలి. అందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అతిత్వరలోనే ఫలప్రదం అవుతుంది.దక్షిణభారత హిందీప్రచార సభ నలభయి యేండ్లకు పైగా హిందీ వికాసానికి ప్రచారానికి మరువరాని సేవచేస్తూ వస్తున్నది అన్నారు.

ఈసంవత్సరం జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచారసభ హిందీ ప్రారంభిక పరీక్షలు ప్రాథమిక, మధ్యమ రాష్ట్రభాషలలో హైదరాబాదులో ఉత్తీర్ణులైనవారికి బహుమతులు శ్రీ ఎల్.ఎన్.గుప్త బహుకరించిరి.

35 వేలటన్నుల ఈజిప్టు బియ్యం

కైరో, డిసెం 26

35 వేలటన్నుల ఈజిప్టుబియ్యాన్ని కొనడానికి భారత ప్రభుత్వం నేడు ఒప్పందంపై సంతకాలు చేసింది. భారత ఆహారశాఖ డైరెక్టర్ జనరల్ హెచ్. లాల్ నాయకత్వంలో ఇక్కడికివచ్చిన ప్రతినిధివర్గం ఈ బియ్యం కొనుగోలు గూర్చి గత పక్షరోజులుగా సంప్రదింపుల జరిపింది.

లేఖావళి

ఆయుర్వేద చికిత్సాలయాల మూసివేత?

ఆర్యా!

ఈనెల 16వ తేదీన లోకసభలో కేంద్ర ఆరోగ్య శాఖామంత్రిణి శ్రీమతి డా. సుశీలానయ్యరుగారు దేశములో పలుచోట్ల ఆయుర్వేద ఔషధాలయములు మూసివేయవలసిన అవసరము ఏర్పడినదని అందుకు కారణం ఏమిటంటే చాలా కొద్దిగా జనులు అద్భుత చికిత్స పొందుటకు వస్తున్నారని చెప్పినది. ఆయుర్వేదముపై మంత్రిణి! ఎంత దురభిప్రాయముతో గూడిన అయిష్టము వున్నప్పటికీ, ప్రభుత్వము వారికి సవతితల్లి ప్రేమయె ఉన్నప్పటికి ఆయుర్వేద వైద్యవిధానము, జయప్రదముగా సాగినదనీ, సాగుచున్నదనీ, సాగుచుండనీ, నొక్కి చెప్పుచున్నాము. పాశ్చాత్య విద్య నభ్యసించినవారూ అట్టి జీవితాలకలవడినవారు ఎన్నియో కోట్లమంది ఆయుర్వేద విధానమందు సంపూర్ణ విశ్వాసము కలిగియున్నవారూ వందల సంవత్సరములు పరరాజుల పాలనలో సవతితల్లి ప్రేమతో చూడబడినా బుగ్వేద కాలమునుండి ఋషుల ఆశీస్సులు పొందిసంప్రదాయానుసారం సాగుతూ వచ్చిన విధానం యిది, భారతజాతీయ ప్రభుత్వములోని మంత్రులే ఇట్టనుట అయోగ్య కరమైనది. తగిన ప్రోత్సాహముపొందే తీవిధానం ఎంతో జయప్రదంగా సాగుననిచూపి బుజువుచేయుటకు సిద్ధముగా వున్నాము. ఉదాహరణకు. సికింద్రాబాదులోని ఒక ఆయుర్వేద డిస్పెన్సరీలో 1962లో సుమారు 66050 రోగులకు (ఒక సంవత్సరములోనే) చికిత్సచేయబడినది. దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి గ్రాంటు మందు ఖర్చులతో సహా రూ (80)లు మాత్రమే. ఒక్కొక్కరోగిమీద అయిన ఖర్చు సగటున 4 నయా పైసలు మాత్రమేనని ఆడిట్ రిపోర్టునుబట్టి చూడగా తెలియుచున్నది. సికింద్రాబాదులోని ఉదారహృదయు లొసగిన చందాలవల్ల ఈ ఔషధాలయమునకు 50వేల రూపాయలు ఖరీదుచేసే స్వంత భవనము ఏర్పడ్డది. తగిన పోత్సాహము మందుల సౌకర్యాలు ఇచ్చుటకు బదులుగా నిరుత్సాహకరముగా ఆయుర్వేద డిస్పెన్సరీలలోనికి ఎవరూ రావడము లేదని మంత్రిణిగారు చెప్పడం చాలా విచారకరము. ఇతరౌకగా ఇతర విధానములలో చికిత్స జరుగగలదేమో మంత్రిణిగారు చెలువగలరా? ఈవిధానము శాస్త్ర యుక్తముగా నిర్దుష్టముగా నేర్పడినట్టిదిగాని ఎప్పటి కప్పుడు మార్చుకొను పద్ధతులు గలదికాదు. యుగాలతరబడి మేరు శిఖరంవలె ఈ విధానంలోని సూత్రములు హిందూ ధర్మములోవలె నిలువబడి యున్నది. దీని గొప్పదనమును ప్రభావమును శంకించేస్థితికి మంత్రిణిగారువచ్చారు. వారి అజ్ఞానమును చూచి విచారింపవలసియున్నది. డా. హెరాల్డు హెరాను లాంటి ప్రభుత్వ పాశ్చాత్య వైద్యులే గాక మన జాతి పితయగు గాంధీజి కూడ ఆయుర్వేద విధానమును పొగడి ఈఔషధాలు చాల ఉపయోగకరములని పాశ్చాత్య వైద్యము తెల్సుకునే వారికి తెలియవనీ అన్నారు. మొన్న ఈ మధ్యనే మన అధ్యక్షులు శ్రీ. డాక్టరు సర్వేపల్లిగారు ఆయుర్వేద వైద్యవిధానములో శాస్త్రీయ పరిశోధనలు జరుగవలె నన్నారు. తగిన అవకాశములు, సదుపాయములు కల్గించడానికి బదులుగా మంత్రిణిగారు నిరుత్సాహ పరచుచున్నారు. అయినా జనాభాలు 3/4 వంతు మందికి ఈవిధానములు చికిత్స జరుగుచూనున్నది. పైగా ఇతర విధానములకు అర్థంకూడ కాని వ్యాధులు ఈవిధానము వలన నయము చేయబడుచున్నవి.

భారతదేశము. ఇతర నాగరికతలకు పుట్టినిల్లు. ఎన్నో విషయాలలో ఇతర దేశములకు విజ్ఞానభిక్ష మన దేశము పెట్టిందంటే మనం గర్వించదగిన విషయం. పల్లె ప్రాంతలలో జనులు ఆయుర్వేద వైద్యశాలలను మూసివేయాలని అంటున్నారన్న మంత్రిణిగారి మాట సూర్యకిరణాలు (ఎండ) వస్తున్నవి కనుక 24గంటలు తలుపులు మూసివేయమన్నరీతిగా నున్నది. పల్లెటూళ్ళలోని ఆయుర్వేద డిస్పెన్సరీలు సక్రమంగా సాగటం లేదంటే, ఆయుర్వేద విధానములో లోపమా? కాదు. తగినవైద్యులను ఆచూటకు పంపినవారికి తగిన సౌకర్యములు కలిగించాలి కాపరీ ఉపయోగంలో వారికి స్వేచ్ఛనుండాలి వైద్యశాఖవారు పంపిన మందులే వాడవలెనటూ తగినన్ని మందులు పంపక తగినంత ఆర్థిక సదుపాయములు కలుగజేయక ఔషధాలయములను ప్రజలే మూసివేయమంటున్నారంటే-ప్రభుత్వమే దానికి బాధ్యత వహించవలెను, గాని ఆయుర్వేద విధానము కాదు.

వైద్య విద్వాన్
చి॥ లక్ష్మణాచార్యులు
మెంబర్ బోర్డుఆఫ్ ఇండియన్ మెడిసన్
[ఆం.ప్ర] సికింద్రాబాద్.



మద్రాసు రాష్ట్రంలోని ఒక గ్రామంలో స్వచ్ఛంద శ్రమదానంద్వారా వాననీరు ప్రవహించేకాలువను త్రవ్వుతున్న గ్రామస్తులు-పంచాయతీరాజ్ కార్యకలాపాలలో ఇదొక దశ.

అలీన రాజ్యాల సమావేశానికి చైనా వ్యతిరేకత

స్వార్థప్రయోజనాలకు పాకిస్థాన్‌ను వుపయోగించుకోడానికి చైనా ఎత్తుగడ

సమస్టి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్, సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి బండారు నాయకేలు సూచించిన అలీన రాజ్యాల సమావేశానికిబదులుగా బాండుంగ్ సమావేశం పద్ధతిలో ఆఫ్రికా, ఆసియా దేశాల సమావేశాన్ని పెకింగ్ కోరడం స్వతహాగా వున్న భయమే కారణం. ఈసమయంలో అలీన రాజ్యాల సమావేశం జరిగితే పెకింగుగుట్టు బయటపడడమేగాక, తనకు వ్యతిరేకంగావున్న అంతర్జాతీయ దేశాలు పటిష్టం కాగలవన్న భయంతో పెకింగ్ బాధపడుతోంది.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడూ, సింహళ ప్రధాన మంత్రిణీ ఎంతో దూరం ఆలోచించి, ఆసమావేశం జరగడం అతిముఖ్యమని భావించే అలీన రాజ్యాల సమావేశం జరగాలని సూచించారు. అణ్వస్త్ర పరీక్షలపై నిషేధం, నిరాయుధీకరణల వంటి అతిముఖ్య సమస్యల విషయంలో అలీన రాజ్యాలు ఐక్యరాజ్య సమితిలోనూ, వెలుపలా నిరంతర కృషి ఫలితంగా ప్రాపంచిక దేశాలమధ్య సామరస్యాన్ని సాధించాయి.

అణ్వస్త్ర నిషేధం విషయంలో పరిమిత ఒప్పందం కుదిరినప్పుడు, పూర్తి ఒప్పందం త్వరలోనే కుదరగలదన్న ఆశాభావాన్ని అణ్వాయుధ దేశాలు వెల్లడించాయి. ఆలస్యసాధనకు అగ్ర రాజ్యాలు విదేశాంగ మంత్రులద్వారా మంతనాలు జరిపాయి ఇదికూడా అలీన రాజ్యాల కృషి ఫలితమే.

అంతర్జాతీయ స్వపక్ష రాలవిషయంలో ఆశాజనకమైన ఈ మార్పు నిలకడగా వుండేటట్లు కృషి చేయాలని అలీన రాజ్యాలు తంటాలు పడుతున్నాయి.

పెకింగ్ ప్రపంచ శాంతికి ప్రమాదకరం

కమ్యూనిసు చైనా ఒక్కటే అణ్వస్త్ర నిషేధ ఒప్పందాన్ని వ్యతిరేకించింది. పరిమిత ఒప్పందాన్ని దుయ్యబడుతూ చిన్న దేశాలలో మున్ముందుగా ప్రచారం సాగించడమేగాక పూర్తి ఒప్పందం కుదరకుండా అనేక అడ్డంకులు కల్పిస్తున్నది చైనా.

రష్యాచైనాల మధ్య సిద్ధాంత సంబంధమైన విభేదాలు, రాజకీయంతో ప్రపంచ శాంతి కృషిని పెకింగు మరింత పలచతో వ్యతిరేకిస్తున్నది. ఇటి పరిస్థితులలో అలీన రాజ్యాల సమావేశం జరగడం పెకింగుకి నష్టం.

ఆసియా, ఆఫ్రికాలలోని చిన్న దేశాలకూ, లాటిన్ అమెరికాదేశాలకు రక్షకుడుగా పెకింగు తనకు తానై ప్రవర్తిస్తున్నది. 1962 అక్టోబరులో భారతదేశంపై దాడి చేయడంలో కూడా ఉద్దేశ్యం అదేనట. భారతదేశంపై దాడిచేస్తే మిగతా చిన్న దేశాలన్నీ తన ఆధిపత్యాన్ని స్వీకరిస్తాయని అభిప్రాయపడింది చైనా.

కమ్యూనిసు చైనా లపయి రష్యా అధిపత్యాన్ని తొలగించాలనీ, కమ్యూనిసు దేశాలమధ్య చీలికలు తేవాలన్న దురుద్దేశ్యమే, రష్యాలో చైనా విధేయాలు పెంచుకోడానికి కారణం. తన అనుసుజాడలలో, తన ఆధిపత్యంక్రింద మెలగాలి సుమా అని చిన్న దేశాలకు, భారతదేశంపయి దండయాత్ర ద్వారా చైనా హెచ్చరిక చేసింది.

రష్యాలో సిద్ధాంత సంబంధమయిన విభేదాలు పెంచుకోవడంవల్ల కమ్యూనిస్టు కూటమినుంచి చైనా కాకి అయినట్లుగానీ, భారతదేశంపయి దాడి చేయడంతో, అలీన రాజ్యాలన్నింటికీ చైనాపట్ల ఏహ్యభావం కలిగింది. కొలంబో ప్రతిపాదనలను పెకింగు తోసిపుచ్చడంతో అలీన రాజ్యాలపట్ల పెకింగు వైఖరి బహిర్గతమయింది.

భారతదేశంపయి విద్వేష జ్వాలలు రగుల్కొలపడమే పాకిస్థాన్ విదేశాంగనీతి. భారతదేశానికి శత్రువులయిన వారందరూ తనకు మిత్రులు. చైనా భారత వ్యతిరేక ఉద్యమానికి పాకిస్థాన్ చేయూత నివ్వడానికి సిద్ధంగా వుంది. పాకిస్థాన్ యిప్పుడు చైనాకు వంత పాడుతోంది. అలీన రాజ్యాల సంగతి ఎలా వున్నా, ఆసియా-ఆఫ్రికా దేశాలలో తిరిగి కాలు పెట్టడానికి చైనా పాకిస్థాన్‌ను మాయగుర్రంక్రింద వుపయోగించుకుంటోంది.

మశూచికి కొత్త మందు: మద్రాసులో ప్రయోగాలు

మశూచి వ్యాధి నిరోధమునకూ, నివారణకూ ఉపయోగపడే కొత్త మందును- "మూనుబోరన్"ను బరోస్ వెల్కమ్‌సంస్థ కనిపెట్టినది. పరిశోధనాలయములలోనూ, ఇతరత్రానూ ఈ కొత్త మందును వాడి ఫలితములను జాగ్రత్తగా పరిశీలించినారు. ఆ తరువాత వెల్కమ్ ధర్మసంస్థ, ప్రపంచ ఆరోగ్యసంస్థ కలిసి మద్రాస్‌లో కొత్త మందికి ఈమందును వాడినవి. ఇప్పటి ఫలితములను ఇకముందు జరిగే పరీక్షలు ధృవపరిచే "టీకాల" తరువాత మశూచి వ్యాధి నివారణకు చాలా ఉపయోగకరమైన మందుగా "మూనుబోరన్ను" ప్రపంచం గుర్తించుకుం

ఈమందును దిరుమతి చేయడానికి దిరుమతి ఇవ్వవలసినదిగా భారత ప్రభుత్వమును వెల్కం సంస్థ కోరుతున్నది ఆరోగ్యశాఖ అధికారుల ద్వారా కొద్ది నెలల్లో ఈ మందు భారత దేశంలో లభించుకుంది.

మరొకవిధంగా కూడా ఇది చాలా ముఖ్యమైన పరిశోధనా క్రియల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులని వారణకు ఉపయోగపడే "మందు" కనిపెట్టడ ఇదే మొదటిసారి

పిల్లైన తరువాత పుట్టినమందు శిశువులకు టీకాలువేయడమూ, కొంత వ్యవధిలో మళ్ళీమళ్ళీ టీకాలు వేయడమూ ఒక ప్రాంతములో మశూచి వ్యాధి వచ్చిన వారినితాకే వారందరికీ టీకాలువేయడమూ చాలా దేశములలో చాలా కాలంగా మశూచి వ్యాధి నిరోధక విధానంగా గుర్తించినారు.

పైన వివరించిన పద్ధతుల ననుసరించిన ఫలితంగా చాలా దేశముల నుంచి వైదొలగిన ఈవ్యాధి. ఇట్టివిజయముల పర్యవసానంగా మశూచి ఎంత ప్రమాదకరమైన వ్యాధియో విస్మరించే ధోరణి ఎక్కువైనది. తత్ఫలితంగా ఎక్కడోఒకచోట ముంచెత్తుకు వస్తున్నది ఈవ్యాధి. సాధ్యమైనంత త్వరగా నివారించడం జరగడంలేదు.

మశూచివ్యాధిని అదుపులో పెట్టడము తెలిసినతరువాత ఆవ్యాధిని జయించినట్టు కానేకాదు. 1959లో ప్రపంచం మొత్తంమీద 2,50,000 మందికి ఈవ్యాధివచ్చినట్లు నమోదయినది 1962లో యీసంఖ్య73,000కు తగ్గినది, లెక్కలలోకిరాని యీవ్యాధిగ్రస్తులు ఇంకాచాలామంది ఉంటారు.

టీకాలు వేయించుకోకుండా మశూచివ్యాధివచ్చిన వారిని తాకే వారికి ప్రమాదం ఎక్కువ. అట్టివారి ఆయా తీసి టీకాలు వేసినాకూడా ప్రయోజనం ఉండదు. విశేషించి రోగిని తాకినతరువాత రెండు మూడు రోజుల తరువాత టీకాలు వేసినా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే అట్టివారిలో టీకామందు పని చేయనారంభించక పూర్వమే వ్యాధి పొడచూపి వర్ధిల్లుతుంది.

ఇట్టి సందర్భముల కారణముననే ఒకప్రాంతములో ముమ్మరంగా యీ వ్యాధి వ్యాపించడం జరుగుతుంది. ఇట్టివారు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా ఎస్తుంది యీ ప్రాంతములో.

ఇట్టి సందర్భములలోనే యీ కొత్తమందు చాలాబాగా పనిచేసే అవకాశములున్నవి.మద్రాసురాష్ట్రంలో

(4 వ పేజీ చూడుడు)



మైసూరు గ్రామంలోని పూర్తినహిళా పంచాయతీ దృశ్యమిది. వారు కొందరు అనుభవజ్ఞులైన గ్రామస్తుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

సినీ-జగత్తు

(మా సినిమా ప్రతినిధి)

ముప్పిరిగొనే జనవరి

ముప్పిరిగొనుప్పాదిలింద్రులనూ ఉక్కిరిబిక్కిరిచేసే ముప్పిరిగొనే ముఖ్యమైన-ముచ్చటైన చిత్రాలన్నీ జనవరినెలలోనే వస్తున్నాయి. చిత్రాలకొరత లేదు, "యువన్ ఫేవరైట్ థియేటర్ల"కొరత ఇక ఎలగోర్కవలసి ఉన్న సమస్య అవుతుందేమో,

ముగ్గురు యువతుల ముగ్ధమోహన ప్రేమ వాగురతో పడి చివరకు ఒక్క పూజాఫలాన్ని ఎన్నుకొనే తెలుగు జమిందారుబిడ్డ కథ-శంభూఫిలిమ్స్ "పూజాఫలం" ఈజనవరి చిత్రాల ఫెరేడుకు అగ్రశ్రేణిలో నిలిచి ముందుగా వస్తున్నది....

మూడుతరాల గాథను ముచ్చటగా చిత్రించిన బాబూ మూవీస్ వారి "మూగమనసులు" సంక్రాంతికి తెలుగు ప్రేక్షకుల్ని పలకరించబోతున్నాయి. ముగ్ధగా హృదయం విప్పుకున్న తరుణంలోనే అఘాతాలు తగిలి ముకళించుకొనిపోయి మూగబోయినమనసులోని అనురాగ తరంగాల్ని వెల్లడించగల జగపతివారి "ఆత్మబలం" పౌష్యలక్ష్మిని ఊతగొని వస్తున్నది. ఈ మూడింటిలోనూ నాయకపాత్ర నాగేశ్వరరావుది.

ముళ్ళపూడి వెంకటరమణ కలం నుండి జాలువారిన శబ్దాల "గుడిగంటలు" రాజలక్ష్మీవారి చిత్రం ఎన్. టి. రామారావు హీరోగా సంక్రాంతికి విడుదలవుతున్నది.

స్పష్టంగా తేదీలు తెలిసిన ఈనాల్గు చిత్రాలేకాక ఇంకెన్ని చిత్రాలు తెలుగు తెరమీద చమక్కుమంటాయో ఈజనవరిలో....మరికొన్ని తెలుగు చిత్రాలు ఇంకా కొన్ని హిందీ చిత్రాలు కలిపి జనవరిలో ప్రేక్షకులు చూడవలసివచ్చే చిత్రాలు పదివరకైనా ఉంటాయని ఊహించడం సబబే కావచ్చు....

మరో అగ్రశ్రేణి చిత్రం జిందగీ

జనవరిలోనే విడుదల కాబోతున్న అగ్రశ్రేణి మధురాసు హిందీచిత్రం జిందగీ కూడా ఇందొకటి.

ఉత్తమస్థాయి నిర్మాణసంస్థ జెమినీ సంస్థ దీన్ని సమర్పిస్తున్నది. అగ్రశ్రేణి నటీనటవర్గం-వైజయంతిమాల, రాజేంద్రకుమార్, పృథ్వీరాజ్‌కపూర్, రాజ్‌కపూర్, మధుమూరీ, హెలెన్, జయంత్, జీవన్, లీలా చిట్నీస్, హీరాలాల్, ముంతాజ్ బేగం-హిందీచిత్ర రాగపుసితారాలంతా ఇందులో నటించారు. ఇదిఅన్నీ సంవత్సరణలు, అవేళ సంఘటనలు, జీవితానికి సన్నిహితమైన సన్నివేశాలు, ఉత్తమ విందూ కలియగలిసిన ప్రణయగాథ ఇది. శంకర్-జైకిషన్ సంగీతపు బాణీలు కూర్చారు.

దేశద్రోహులు

శ్రీ బోళ్ళ సుబ్బారావు దర్శకత్వాన శ్రీరామాఫిలిమ్స్ వారు తీస్తున్న దేశద్రోహులు చిత్రం ఈ నెలాఖరుకే పూర్తిచేయబోతున్నారు. ఇతర ఎడిటింగ్ సెన్సార్ సంసారాలన్నీ జరిగి ఫిబ్రవరి విడుదలకు సిద్ధం కావచ్చునని కుంటున్నారు. ఈ చిత్రకథ, సంభాషణలు: శ్రీ గిరిరాజు రామారావు, శ్రీ సాయిరాం, సంగీతం: శ్రీ ఎస్, రాజేశ్వరరావు నటీనటవర్గం: ఎన్.టి. రామారావు, కాంతారావు, రేలంగి, రాజనాల, రమణారెడ్డి, శోభన్ బాయి మల్లాది దేవిక, జానకి, గిరిజ మున్నగువారు. ఈమధ్యనే వాహినీస్టుడియోలో భారతీయవీరతేజః ప్రభావాన్ని స్ఫురింపజేసే సుదీర్ఘమైనక్లయిమాక్స్ పాటరికార్డు చేశారు.

బాబూమూవీస్ "మూగమనసులు" చిత్రంలో జమున.

బంగారు తిమ్మరాజు

ఫిబ్రవరి విడుదలలోనమే చురుకుగా తయారవుతున్న మరో చిత్రం గౌరీ ప్రొడక్షన్స్‌వారి "బంగారుతిమ్మరాజు" ఎనిమిదిపాటల్లో అరు పాటల చిత్రీకరణతోపాటు ఎనిమిదిరీళ్లకూడా పూర్తయ్యాయి. అరుద్ర పద్యాలు కొన్ని పాటలూ వ్రాశారు. శ్రీ వేంకటేశ్వర సుప్రభాత భాగంకూడా ఇందులో వినిపిస్తారు. కాంతారావు, అనూరాధ, ప్రభాకరరెడ్డి, మాలతి, రామశర్మ గీతాంజలి మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రం శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యాన్ని సుప్రతిష్ఠితం చేస్తుంది.

ప్రమీలార్జునీయం

ఈ మధ్య వాహినీస్టుడియోస్‌లో విజయాధిపతి శ్రీలు నాగిరెడ్డి కెమెరా స్విచాన్ చేసి ఎస్ ఆర్. ముపీస్ వారి ప్రమీలార్జునీయం షూటింగ్‌కు ప్రారంభోత్సవం జరిపారు. దర్శకుడు సి.ఎస్. రావు క్లాప్ బాయిగా వ్యవహరించారు ఈ చిత్రానికి-శ్రీ ఎం.మల్లికార్జునరావు దర్శకత్వం వహిస్తారు. పద్యాలు. పాటలు, బిగువైన సంభాషణలు రచించినది. శ్రీ పింగళి నాగేంద్రరావు. సంగీతం పెండ్యాల. నటీనట వర్గం: ఎన్,టి. రామారావు, కాంతారావు, రేలంగి. పద్మనాభం. మిక్కిలినేని. బాలకృష్ణ, శోభన్‌బాయి, గిరిజ, ఛాయాదేవి, మీనాకుమారి. రాజశ్రీ వగైరా.

ఆభరణాలు ఇష్టంలేని అగ్రశ్రేణి తార

ఆడవాళ్ళు తారలైనా సామాన్య గృహిణులైనా ఆభరణాలంటే మోజుపడడం సహజం. కాని తినగా తినగా గారెలు కనరనే సామెత ఆభరణాలకు కూడా వర్తిస్తుందేమో-ధరించగాధరించగా ఆభరణాలే అసహ్యమౌతాయి కాబోలు.

ఆమె అందాల తార, ముప్పయి చిత్రాల్లో నటిస్తున్నది. అన్ని చిత్రాల్లో నూ ఆ మె సహజ సౌందర్యాన్ని కప్పివుంచేట్లు ఆభరణాలు దిగవేస్తున్నారట ఆ మె ప్రాణానికి ఈ ఆభరణాలన్నీ టన్నులకొద్దీ మోయాల్సి వచ్చినట్లనిపిస్తోంది. అన్నీ అలాటి పాత్రలే ఆ మెధరించాల్సివస్తున్నప్పుడు ఆభరణాలను అసహ్యించుకోక ఏమి చేస్తుంది-ఆ మీనాకుమారి!

ఆ రోజుల్లో తొలితార

పదిహేడు సంవత్సరాల వయస్సులో మోహన్ భవానివారి "పిరబాల"అనే చిత్రంలో నటించి తొలి తారగా తారాపథం అందుకున్న సులోచన 1324లో చిత్రరంగంలో ప్రవేశించింది. ఆరోజుల్లో ఆ మె తీసుకున్న ప్రతిఫలం నెలకు రు.150. తర్వాత 5 వేల వరకూ ఆ మె తీసుకుంది, అప్పట్లో అదే పెద్దమొత్తం అసలు తొలిసారిగా కారుయజమాని అయిన తారకూడా ఆ మేనట,



బహురాణి చిత్రంలో నాయిక మాలా సిన్హా

దిలీప్ దిల్-లీప్

దిలీప్‌కుమార్ హృదయ మెక్కడో ఒరిగిపోయిందని బొంబాయిలో వదంతులుగా ఉన్నాయట. ఇప్పటిదాకా బ్రహ్మచర్య వ్రతనిష్ఠలో ఉన్న బొంబాయిహీరో ఇక హఠాత్తుగా ఎప్పుడో గృహస్థు కాబోతున్నారట. ఇటీవలనేదిలీప్ మహేందా రెహమాన్‌తో కలిసి "దిల్ దియా దర్దులియా" షూటింగ్‌కు నిత్రీకరణకు వెళ్ళారు. అయితే దిలీప్ దిల్-లీప్‌కు కారకు లెవరో బొంబాయి వర్గాలు ఇంకా ఊహాగానాలు చేస్తున్నాయి.

హిందీచిత్ర వార్తలు

సికందరే ఆజం

ఈచారిత్రక చిత్రం ముహూర్తోత్సవం సుమారు 25దినాల క్రితం జరిగిందీనికి దర్శకుడు కేదార్ కపూర్, సంగీతం హన్స్‌రాజ్ బెహల్. ఇందులో పృథ్వీరాజ్. దారాసింగ్, ముంతాజ్, పి. ఎ., జీవన్, తివారీ, వరాల్, రాజన్ హస్కర్. జగదీశ్ మున్నగువారు నటిస్తున్నారు

నవాబ్ సిరాజుద్దౌలా

లోకభారతీవారి మరో చారిత్రక చిత్రం "నవాబ్ సిరాజుద్దౌలా"లో ఇటీవల బ్రహ్మాండమైన మూడు సెట్ల మీద పని పూర్తిచేశారు దర్శకుడు, నిర్మాతఅగు రామచంద్రఠాకూర్. ఈ చిత్రానికి సంగీతం మదన్‌మోహన్.



జనవరి 1వ తేదీ విడుదలకానున్న శ్రీ శంభుఫిలింస్ "పూజాఫలము"లో నాగేశ్వరరావు, గుమ్మడి.

అర్జున్ రెడ్డి దర్శకుడు రాధాకాంత్ ఠాకూర్ ఎడిటర్ ప్రయిజెస్ వారి "జంతర్మంతర్" చిత్రంలో ఎన్నెన్నో ఇంద్రజాల మహేంద్రజాల దృశ్యాలు, పోరాటాలు, నృత్యాలు ఇముడ్చుతున్నారు, జైపూర్‌లోని జంతర్మంతర్; అజ్మీరులోనిదుర్గం,రాజప్రాసాదాలుమున్నగువాటిని ఔట్‌డోర్ షాట్లలో తీశారు. మహిపాల్. విజయాచౌదరి. మెరీ మోహన్, జీవన్‌కళ. బాబూరాజు. మృదుల, ఉల్హాస్ ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

జియారత్

సాయిబాబా, హాజీమలాంగ్ బాబా, ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ, బాలీయా మున్నగువారిని ప్రశంసిస్తు ఖ్వాజాలిల్లి రెండురీళ్ళ చిత్రంగా అహ్మద్‌లక్నవి (నిర్మాత-దర్శకుడు) తయారుచేశారు. ఇదివరలో ఈతడు "కవాలీ ఆఫ్ ఇస్మాయిల్" ఆజాద్" "కింగ్ ఆఫ్ కవాలీస్" "లైలామజ్ను" తీశారు.

శాంసన్

శ్రీకృష్ణ పిక్చర్స్‌వారి ఈస్టుమన్ కలర్ చిత్రం "శాంసన్"లో మల్లికార్జునుడు దారాసింగ్ శాంసన్ పాత్ర ధరిస్తున్నారు. నిర్మాత దర్శకుడు నానాభాయిభట్; ఇందులో కుస్తీపోటీలు, పులితో పోరాటం, 31అడుగుల పొడవు డాగన్‌తో పోరాటం చిత్రీకరించబడ్డాయి. ఇందులో ప్రధాన పాత్రధారిణి అమిత.

బహుబేగం

అశేష ప్రజాదరణ పొందుతున్న మేరేమహబూబ్‌వంటి మరో చిత్రం లక్నో ముస్లిం సంస్కృతీ వాతావరణాన్ని ఇస్లాం మర్యాదల్ని పరిపోషిస్తు ఈస్టుమన్ కలర్‌లో తయారవుతున్నది నిర్మాత జాన్‌నిసార్ అక్తార్ సంభాషణలు ఇస్మత్‌చుగ్తాయ్. ఇందులో నటీనటవర్గం-మీనాకుమారి, అశోక్ కుమార్, ప్రీతిబాల, ప్రదీప్‌కుమార్, జానీవాకర్, సప్రూ లలితాపావర్ మొదలైనవారు,

బొంబాయి చిత్రాల్లో దక్షిణాది తారలు

దక్షిణాదితారగీతాంజలి మునీలాండ్ వారి "పరాస్మని" చిత్రంలో మహీపాలుకు నాయికగా నటిస్తున్నది. కె. కె. రెడ్డినిర్మాతగా సినీ క్రాస్టుమన్ వారి "ఉలజ్‌గయేనయన్" చిత్రంలో మరో దక్షిణాదితార రాజశ్రీ నటిస్తున్నది; మంజీత్‌కుమారు, మజ్ను, కుందన్ మున్నగువారు కూడా ఇందులో ఉన్నారు.

వీర భీమసేన్

ప్రదీప్ పాటలు వాయగా సి. రామచంద్ర సంగీతం కూరుస్తున్న "వీరభీమసేన్"చిత్రంలో దారాసింగ్, కింగ్‌కాంగ్, మహిపాల్, తివారి, అనితాగుహ నటిస్తున్నారు, నిర్మాత-దర్శకుడు శ్రీ చంద్రకాంత్.

నిర్మాత కె.ఎన్, ఫ్రాన్సిస్ ఫిలింస్ పేరిట రాజేశ్‌నందా దర్శకత్వాన నృత్యాలు, మ్యూజిక్‌లు నిండుగా ఉండే "ప్రొఫెసర్ ఎక్స్"అనే చిత్రం తయారుచేస్తున్నారు. రంజన్, విజయాచౌధరి నాయకనాయకీ పాత్రలను, మారుతి హాస్య పాత్రను ధరిస్తున్నారు.

బన్సాల్ పిక్చర్సులో రాజేంద్రకుమార్

ప్రముఖ కలకత్తా నిర్మాత ఆర్. డి. బన్సాల్ తాను తొలి హిందీచిత్రాన్ని భారీయెత్తున ఈస్టుమన్‌కలర్‌లో తీయబోతున్నారు. బొంబాయిలోనే నిర్మించే ఈచిత్రంలో ప్రధాన పాత్రకు రాజేంద్రకుమార్ బుక్ చేయబడ్డారు.

సెవెన్ ఆర్ట్సు పిక్చర్సు తొలిచిత్రం

సెవెన్ ఆర్ట్సు పిక్చర్స్ అను నూతన సంస్థ తమ తొలి చిత్రాన్ని హిందీలో బ్రహ్మాండమైన స్థాయిని ఈస్టుమన్ కలర్ లో నిర్మించబోతున్నారు. ప్రధానపాత్రలకు రాజ్‌కపూర్, వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. చిత్రానికిఇంకా పేరు పెట్టలేదు. షకీల్ బదాయుని పాటలు వ్రాయగా ఒ. పి. నయ్యర్ సంగీతం కూరుస్తున్నారు. సురేంద్రరాయ్ కళాదర్శకత్వం. నిర్మాత మదన్ మోహన్.

లేటెసు కేతిగాడి లాగున్నాయిరే శ్రీ శంభుఫిలింస్ "పూజాఫలము"లో రమణారెడ్డి.

సాంజ్ బౌర్ సవేరా

ఎస్.జె. ఫిలిమ్స్ "సాంజ్ బౌర్ సవేరా"చిత్రం ఈ నెలలోనే పూర్తి కాలోతున్నది. దర్శకుడు హృషీకేశ్ ముఖర్జీ ఇప్పటికే హీరోయిన్ మీనాకుమారి నటించవలసిన దృశ్యాలన్నీ పూర్తిచేశారు ఇతర నటీనట వర్గం-గురుదత్. మెహమూదు, మనోమోహన కృష్ణ, సుభాషోకే, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ, జగదేవ్. ప్రీతిబాల తదితరులు. పాటలు శైలేంద్రి. వాజతులు-సంగీతం శంకర్ జైకిషన్లు. నిర్మాత సావంతిలాల్ షా.

"రిపబ్లిక్ ఆఫ్ ఇండియా"

భారత స్వాతంత్ర్య చరిత్రను సంక్షిప్తంగా పూర్తి వివరాలతో ఫిలిమ్స్ శాఖ నిమిత్తం దర్శక నిర్మాత మృణాల్ సేన్ (బెంగాల్) తయారు చేస్తున్నారు. ఇదిరీళ్ల అడుగుల పొడవు డాక్యుమెంటరీ చిత్రం. ఈ డాక్యుమెంటరీకి కథా వ్యాఖ్యానం కె.ఏ. అబ్బాస్ వ్రాశారు.

హోమ్‌గార్డు దళం; పౌరుల పౌరస్వత్వం

"హోమ్‌గార్డు దళం" అనే పేరిట భారతప్రభుత్వ ఫిల్ముశాఖ నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రం యీనెల రెండోవారంలో దేశవ్యాప్తంగా విడుదలైంది. హోమ్‌గార్డు దళం క్రమశిక్షణతో కూడిన స్వచ్ఛంద సేవక దళం. ఇందులో స్త్రీలు కూడా చేరవచ్చు. అత్యవసర పరిస్థితులలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రభుత్వానికి తోడ్పడడం, తంతి, తపాలా, టెలిఫోనులూ మొదలైన అత్యవసర శాఖలను నిర్వహించడం-యీదళం నిర్వహించే యీ మొదలైన విధులను అందుకై శిక్షణను యీ చిత్రంలో వివరించారు.

ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా విడుదలైన "పౌరులు-పౌరసత్వం" అనే ఫిల్ముశాఖ మరో డాక్యుమెంటరీ చిత్రంలో ఉత్తమ పౌరసత్వం ప్రాముఖ్యాన్ని గురించి వివరించబడింది. ఉత్తమ పౌరులుగా రూపొందడానికిగాను బాలబాలికలకు మంచివిషయాలు హృదయానికి హత్తుకొని పోయ్యే ఆ పిన్నవయస్సులో సరియైన శిక్షణ ఇవ్వవలసిన అవసరాన్ని గురించి వివరిస్తూ మంచి తరహాకు చెందిన పౌరులు ఎలా ప్రవర్తిస్తారో ఉదాహ

(శేష పేజీ తరువాయి)

2,000మందికి మశూచి వ్యాధి తగిలినవారికియీమందును వాడి వారిలో వచ్చేమార్పులను అంటు వ్యాధులఆస్పత్రిలో పరిశీలనచేసినారు. వీరిలో సగంమందికి టీకాలతో పాటు ఈ కొత్త మందు కూడా ఇచ్చినారు మిగతా సగంమందికి ఈ మందు ఇవ్వకుండా టీకాలు వేయించినారు.

మశూచి వ్యాధి వచ్చిన వారిని తాకినవారు ఈ 2,000 మంది కొత్త మందు ఇవ్వని 1,126 మందిలో 78 మందికి మశూచివచ్చినది. 12గురు మరణించినారు "మారుబోరన్" మందును వాడిన 1,101 మందిలో ముగ్గురికి మాత్రమే మశూచి కొద్దిగా వచ్చినది. వారిలో ఎవరూ మరణించలేదు.

ఈముగ్గురిలో ఒకరు టీకాలు సరిగ్గా వేయించుకొనలేదు అంటే సరిగ్గా వ్యాధిని వ్యాపింపజేయడానికి తగిన ఉదాహరణ అన్న మాట. మిగతా ఇద్దరూ నిర్ధారించినదానికంటేతక్కువ మోతాదులోనే వాడినారు ఈ కొత్త మందును.

ఈమందునువాడనివారిలో మశూచి వచ్చిన 78మందికి యెక్కువగానే వచ్చినది ఈవ్యాధి.

ఈరెండు రకముల రోగులలో ఇది ఇంత వ్యత్యాసం కనిపించడానికి ఈ కొత్తమందును ఉపయోగించడంకంటె మరే కారణమూ కనిపించదు: అంటె వ్యాధి రావడాన్ని 100కి 96కంటులు నివారించిన దన్నమాట, ఈ మందు టీకాలు వేసినా ప్రయోజనం లేని వారికికూడాయీమందు ఉపయోగపడినట్టు కనిపించుతుంది. ఇట్టివి చాలా ప్రమాదకరమైన సంక్రాంతులు. ఇట్టి వారు మశూచితో మరణించే అవకాశాలు యెక్కువ,

అంతేకాదు ప్రమాదంలేని మందుగా కనిపించుతుంది "మారుబోరన్" కొద్దిగా వాంతులూ, తలతిప్పడం వంటివి వినా మరే విపరీతములూ కనిపించలేదు. ఈ మందును ఉపయోగించినవారిలో అతి ప్రమాదకరమయిన మశూచివ్యాధి నిరోధములో కొద్దిగా "వాంతులు వచ్చినా ప్రమాదమేమీ లేదు.

మశూచి నివారణకు "మారుబోరన్"ను కనిపెట్టిన ఫలితంగా క్రిముల వల్లవచ్చే ఇట్టి వ్యాధుల నివారణకు ఇంకా కొత్త మందులను కనిపెట్టవచ్చున్న విశ్వాసం అలవడినది శాస్త్రవేత్తలకు. ఈవిషయమై వెల్కం పరిశోధనాలయాలలోని శాస్త్రవేత్తలూ తదితర పరిశోధనాలయాలలోని శాస్త్రవేత్తలూ కృషిచేస్తున్నారు.

క్రిముల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు కొత్త మందులను కనిపెట్టే మార్గము "మారుబోరన్"తో ఏర్పడినది.

మహిళా ప్రపంచం

నారీజీవితం కంటకమయంగానే ఉంది

స్త్రీలు అన్నిరంగాలలోనూకొద్దో గొప్పో కృషిచేస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్న ఈ రోజులలో స్త్రీలు తరతరాలుగా అనుభవించిన బానిసత్వాన్నీ వారిపై పురుషులు సాగించిన అత్యాచారాలను గురించి చెప్పడం అనవసరం. స్త్రీవిద్యనుగురించీ బాల్యవివాహాల నిషేధం గురించీ ప్రబోధించవలసిన సమయం దాటిపోయింది. ఈనాడు బాలికలకు చదువెందుకని ప్రశ్నించేవారు తక్కువ. అధిక సంఖ్యాకులు స్త్రీవిద్య ప్రాముఖ్యాన్ని గుర్తించి మహిళలకు కొంతస్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కల్పించారనే చెప్పవచ్చు. స్త్రీలు చదువుకొని ఉద్యోగాలు చేస్తూ, కొంతప్రగతిని సాధించిన ఈరోజులలో స్త్రీకి సంఘంలోగల స్థానమెలాంటిది?

కొన్ని శతాబ్దాల బానిసత్వం అనంతరం నేడుస్త్రీలు ఆర్థికంగాను సాంఘికంగానూ కొంత ఉన్నతి సాధించారు. అన్నిరంగాలలోనూ కృషిచేస్తూ అభ్యుదయగా ముతౌతున్నారు. ఈప్రవాహం ఇలాసాగిపోతూనే ఉంటుంది. ఇక స్త్రీల కొరకు ప్రత్యేకంగా చేయవలసిందేమీలేదు.అని కొందరు సంస్కర్తలు నేడు అభిప్రాయపడుతున్నట్టు

కుమారి బి.విజయభారతి

తోస్తోంది. నేటి మహిళలు పురుషులతో సమానహక్కులు అనుభవిస్తు స్వాతంత్ర్యాన్ని కలిగివున్నారని వారి అభిప్రాయమైతే కావచ్చు. కాని ఇది సత్యదూరమని చెప్పక తప్పదు. స్త్రీలు ఏయేరంగాలలో ఎంతకృషిచేసి ప్రగతి సాధించినా పురుషులను మించి పురోగములయినా సంఘం దృష్టిలో స్త్రీకిగల స్థానం ఎంతమాత్రం మారలేదు. ఎంతవిద్యావంతురాలే కానీయండి ఎంత సమర్థురాలు కానీయండి స్త్రీని పురుషునితో సమానంగా గౌరవించటం మన సమాజానికి కిట్టదు. ఇందువల్లనే విద్యా వైజ్ఞానికరంగాలలో ఎంతఅభ్యుదయాన్ని సాధించినాతరతరాలనుండేవస్తున్న స్త్రీ జీవితంలో మార్పేమీలేకపోగా నేటికి సమస్యలు ఇంకా క్లిష్టతరమయినాయి ఇంటా బయటకూడా అనేక గురుతరమైన బాధ్యతలు నిర్వహిస్తూ పలువురి మర్మలకూ అపహాసనలకు పాత్రురాలవుతోంది నేటి స్త్రీ నేటి ఉద్యోగినులను చూడండి. వారిలో చాలావరకు మధ్యతరగతి మహిళలే. ఎక్కువమంది ఆర్థిక పరిస్థితులదృష్ట్యా ఉద్యోగంచేస్తున్నవారే. వీరికిగృహరంగంలోనూ సాంఘిక రంగాలలోను కూడా పరిశ్రమతప్పడములేదు. అది ఏవిధంగా చేసినప్పటికీ సంఘము వేయినోళ్ళతో వీరిని విమర్శిస్తూ వుంటుంది, సౌఖ్యమూ మానసిక తృప్తీ, సంఘంలోగౌరవనీయమైన స్థానమూ ఇవన్నీ నేటి స్త్రీజీవితంలో లోపించాయి.విద్యావంతులయిన మహిళలకు ఇవిఎక్కువగా వర్తిస్తాయనవచ్చు. అయితే అందరి జీవితాలూ ఇలాగే వుంటాయని ఎవరూ అనరు. అధికసంఖ్యాకుల పరిస్థితులలా ఉంటున్నాయని మాత్రమే నేనుచెప్పేది.

అయితే స్త్రీల పురోభివృద్ధిఇలా అపహాసనలకు గురికావడానికి బాధ్యులెవరు: అని ప్రశ్నించుకుంటే సంఘంఅని మాత్రమేజవాబవస్తుంది. ఆధునిక స్త్రీ జీవితాన్ని ఆమె ఆదర్శాలనూ అభిలాషలనూ అర్థముచేసుకొని సహకరించే సహృదయత నేటి సమాజానికి ఇంకా అలవడలేదు. ఎటుచూసినా స్త్రీలపట్ల కలుషిత వాతావరణమే కానవస్తున్నది. కొన్నిశతాబ్దాలపూర్వం స్త్రీజీవితం ఎలా శృంఖలాబద్ధమై ఉండేదో నేడూ అలానే వున్నది.

అయితే ఇది బంగారు సంకెళ్లు ఆమె జీవితంలో మార్పేమీలేదు. స్త్రీవిద్య, స్త్రీ స్వాతంత్ర్యంనామమాత్రాలే. ఆదర్శాల అడుగున వున్న నారీ జీవితం కంటకమయంగానే వున్నది. సాంఘికంగానూ ఆర్థికంగానూ స్త్రీకి ఏమీ విలువలేని పూర్వపురోజులకూ నేటికీ ఏమిటి తేడా. నేడు స్త్రీలు చదువుకొని ఉద్యోగాలుచేస్తున్నంత మాత్రాన వీరికి ఆర్థికస్వాతంత్ర్యం వచ్చిందంటారా. ఆపరిస్థితులలో అది ఎన్నికుటుంబకలహాలకూ, దాంపత్య విచ్ఛిన్నానికూ దారితీస్తున్నదో మనం గమనిస్తూనేవున్నాం. సంఘసంస్కర్తలుగా పేరొందినవారే తమపరకూ వచ్చేసరికి ఆశయాలను గాలికి వదిలేస్తున్నప్పుడు సామాన్యుల సంగతిచెప్పేదేముంది.

విద్యా వైజ్ఞానిక రంగాలలో ఎంతో అభ్యున్నతిని సాధిస్తున్న నేటి నారీ మణులసంఘజీవితము ఇంత కంటకావృతంగా పరిణమించటానికి సంఘ దృక్పథమే కారణం. స్త్రీలను సముచితరీతిని గౌరవంగా చూడటము అలవాటుచేసుకోనంతవరకు స్త్రీలు ఎంతకృషిచేసినాతమ ధ్యేయాన్ని చేరగల్గటందుష్కరమే అవుతుంది. స్త్రీలుచేస్తున్న ప్రతిపనినీ వెయ్యికళ్ళతోపరిశీలిస్తూ కేవలం విపరీతార్థాలు తీయడమే పనిగా పెట్టుకున్న మన సమాజ స్త్రీలను మర్యాద మన్నలతో చూడటము నేర్చుకోవాలి. హిందూ సంఘానికి శిరోధారమైనమనధర్మశాస్త్రంలో స్త్రీ పూజ్యురాలే అనబడినది.

"యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః
యత్రైతాస్తున పూజ్యన్తే సర్వాస్తత్రాఫలాః క్రియాః"

స్త్రీలు ఏగృహములలో పూజింపబడుచున్నారో అచ్చట దేవతలు క్రీడించుచున్నారు వారే గృహమందు పూజింపబడుటలేదో ఆగృహమున చేయబడు సత్కర్మలన్నియు నిష్ఫలములు. అని మనువుచెప్పున్నాడు. వైదదన్తములే కానీ మానవ కల్పితములేకానీ ధర్మశాస్త్రాలలోని యీవిషయం నుండి నాటికాలంలో స్త్రీలకు సంఘంలో ఎంతటి గౌరవనీయమయిన స్థానముండేదో తెలుస్తుంది. భారతీయ సంస్కృతిని గూర్చి, వేదపురాణాలనుగూర్చి స్మృతిశాస్త్రాలనుగూర్చి గర్వంగా చెప్పుకొనే మనం పైవిషయాలను ఎందుకువిస్మరిస్తున్నామో తెలియకుండా వున్నది. వేదకాలములో స్త్రీలకు సంఘంలో అనన్యమయిన స్థానంవుండేదని పైదానినుండి తెలుస్తుంది. వేదకాలంనాటి స్త్రీకి సమకాలీన స్త్రీజీవితానికి గల భేదసామ్యాలను చూద్దాం.

హిందూసంఘంలో స్త్రీకిగల స్థానాన్ని గురించి తర్కించేటప్పుడు పురుషులకున్న ఆధిక్యం స్త్రీకిలేదని ఒప్పుకోతప్పదు సృష్టిలోనేవేదనలకూ ఆశంతనలకూ నిలయంగా సృజింపబడిన స్త్రీకి, ధర్మశాస్త్రాలు కూడా కొన్ని ఆంక్షలు విధించడములో అబ్బురమేమీలేదు. అయితే ఇన్ని ఆంక్షలలోనూ కూడా వారు గౌరవనీయులుగా పూజ్యార్హులుగా చెప్పబడ్డారు. స్త్రీలస్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఎలావున్నప్పటికీ లోకములో అందరికంటే తల్లియేపూజ్యురాలని మనధర్మశాస్త్రాలు చెప్తున్నవి.

'ఉపాధ్యాయాన్ దశాచార్య ఆచార్యాణాంశతం పితా
సహస్రంతు పితౄన్ మాతాగౌరవేణాతిరిచ్యతే."

పదిమంది ఉపాధ్యాయులకంటె ఒక యాచార్యుడు ఎక్కువగౌరవార్హుడు. నూరుమంది ఆచార్యులకంటె తండ్రియు, తండ్రికంటె వేయిరెట్లు తల్లియు పూజ్యార్హులని మనువు చెప్తున్నాడు.

(5వ పేజీ చూడుడు)

జనవరిలోనే విడుదల కానున్న జగపతివారి "ఆత్మబలం"చిత్రంలో రెండు సన్నివేశాలు. నాగేశ్వరరావు. జగ్గయ్య; నాగేశ్వరరావు, వి. సరోజాదేవి ఈచిత్రాల్లో ఉన్నారు.

టెండర్ నోటీసు

సక్కరీ నగర్ (సెంట్రల్ రైల్వే) వద్ద మా ఫ్యాక్టరీలో పున:ట్టి డగువ పేర్కొనబడిన స్క్రాప్‌ను కొనుటకు సీల్డు టెండర్లు కోరబడు చున్నవి.

(1) పాత ఎమ్. ఎస్. కంటెయినర్స్, ఎమ్.ఎస్. సెంట్రిఫ్యూగల్ లైనర్లు మొదలగువాటిచే తయారుకాబడిన లైట్ ఎమ్. ఎస్. స్క్రాప్.

(2) కేన్ క్యారియర్ స్లేట్స్‌గల ఎమ్. ఎస్. స్క్రాప్, ఇంటర్ క్యారియర్ స్లేట్స్, ఎమ్. ఎస్. ప్లేట్లయొక్క ముక్కలు, పైపులు వగైరా.

(3) మిల్ రోలర్ షెల్స్‌యొక్క హెవీక్యాస్టు ఐరన్ స్క్రాప్, సల్ఫర్ స్క్రబ్బర్స్ వగైరా.

కొనదలచినవారు పై స్క్రాపు వస్తువులను మా సక్కరీనగర్ కార్యాలయంలో తనిఖీ చేసుకొని, ప్రతివర్గమునకు విడిగా "యథాతథం" పద్ధతులపైన తమ టెండర్లను 9-1-1964 గురువారం సా॥ 3 గం. వరకు దిగువ సంతకం చేసినవారికి అందజేయవలెను.

1వ అంశమునకు విడిగా స్టాకు చేయబడిన మొత్తానికి తూనిక పద్ధతి లేక లమ్‌సమ్ పద్ధతిన టెండర్ పంపించవలెను. మిగతా రెండు అంశములకు "టన్ను" చొప్పున టెండర్లు యివ్వవలెను.

1వ అంశమునకు రు. 75/- మరియు 2, 3 అంశములకు టెండర్ చేసే మొత్తమునకు టన్నుకు రు. 5/- రేటు చొప్పున కోరబడిన డిపాజిట్ పైకము టెండర్‌వెంట జతపరుచవలెను. గెలుపొందిన టెండర్‌దార్లు మామూలు ప్రకారం అడ్వాన్సుగా పైకం చెల్లించి స్క్రాప్‌ను 10-2-64 లోపున ఫ్యాక్టరీ ఆవరణనుండి తీసుకొని వెళ్లవలెను. టెండర్‌చేసిన రేటుకు విడిగా అమ్ముకం పన్ను ఛార్జీ చేయబడును. ఏ కారణముచూపక ఏ టెండరయిన కొంతభాగం లేక పూర్తిగా అంగీకరించుటకు, నిరాకరించుట మరియు ఏ దరఖాస్తయిన సరియైనట్లుగా లేనియెడల ఏ వస్తువులయిన అమ్ముకంనుండి నిలిపి వెయబడును.

ఫతేమైదాన్‌రోడ్,
హైద్రాబాద్ (ఆం. ప్ర)

సేల్స్ ఆఫీసర్
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

హైద్రాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ
డిశంబర్- 1963

హైద్రాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ 1963 డిశంబర్- పుస్తకము 31-12-1963 నుండి అమలు జరుగు దానిని 26-12-1963 నుండి వినియోగానికి సిద్ధంగా వున్నది.

చందాదారులు దిగువ కేంద్రముల నుండి తమ వద్ద గల పాత పుస్తకముల మార్చి కొత్త కాపీలను తీసుకోగలరు.

సైఫాబాద్ ఎక్స్ఛేంజి నుండి "3" తో ప్రారంభమయ్యే టెలిఫోన్ నెంబర్లు, గౌలిగూడ ఎక్స్ఛేంజి నుండి "4" తో ప్రారంభమయ్యే టెలిఫోన్ నెంబర్లు, సికింద్రాబాద్ ఎక్స్ఛేంజినుండి "7" తో ప్రారంభమయ్యే టెలిఫోన్ నెంబర్లు.

డైరెక్టరీ కాపీలు మరియు న్యూమెరికల్ ఇండెక్స్ కాపీలు, జి. పి. ఒ. హైద్రాబాద్, హెచ్. పి. ఒ. సికింద్రాబాద్, సి. టి. ఒ. హైద్రాబాద్ సి. టి. ఒ. సికింద్రాబాద్‌లలో 1-1-1964 నుండి కాపీకి రు. 1-50 న. పై. చెల్లించిన అమ్ముకమునకు దొరుకును.

డిస్ట్రిక్టు మేనేజర్
టెలిఫోన్స్, హైద్రాబాద్.





రాత్రింబగళ్లు ఉపయోగకరమైన సరిక్రొత్త

ఖీరావారి 3 వస్తువులుగల సోఫా-బెడ్ సెట్

కే-ప్లాన్ ఫర్నిచర్

ఇదిగో ఖీరావారి సరిక్రొత్త తయారు! దీనిని పగలు సోఫా సెట్‌గా వాడవచ్చును. రాత్రి అదనపు మంచముగా వాడవచ్చును. ఎలా వాడినా అది ఎంతో సౌఖ్యముగా ఉంటుంది. ఖీరావారి ఈ సోఫా-బెడ్ సెట్ సరసమైన ధరలో లభిస్తోంది... మీ అవసరములకు ఎంతో అనువైనది. అది యిండ్లో చోటును మిగుల్చుతుంది. అతిథులు వచ్చినప్పుడు దీనిని సులభముగా మార్చి మీకు కావలసినట్లు వాడవచ్చును. దీని ఉపయోగమునకు మీరు ఆశ్చర్యపోతారు!

సోఫా-బెడ్, సైజు: 6 అ॥ × 3 అ॥
సైల్. నెం. 6315 సి.
అనుకొను చేతులు లేకుండా.
దానికి సరిపడు సోఫా కుర్చీలు.
ఇంకా: సైల్ నెం. 6315ఎ,
క్రోమియమ్ పూయబడిన గొట్టాల అనుకొనే చేతులుగలవి; 6315బి, పెయింటు చేయబడిన గొట్టాల చేతులుగలవి.

జయానంద్ ఖీరా అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్
లాంబాలు 54

Khira

JWT-JK 1274

భారతదేశమంతటా ఖీరావారి అధికారము పొందిన డీలర్లవద్ద లభిస్తోంది

అధికారం పొందిన డీలర్లు అండ్ స్టాకిస్టులు: మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెని, ప్రయివేట్ లిమిటెడ్: 5-9-522, అబిడ్‌రోడ్: హైద్రాబాద్- (ఆం. ప్ర.)



హైద్రాబాద్-ఎ

శనివారం డిసెంబరు 28

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి కేలే), 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి కేలే), 7-30 బృందగానం 7-45 దేశభక్తి పాటలు, (హిందీ), 8-00 ఆం-వా, 8-15 విజయవాడవలె, 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 నవరస ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 హామారే ఉత్తర సీమాంతకే ప్రహరీ: 7-25 శోతల ఉత్తరాలకు, జవాబులు [ఉర్దూ]. 7-30 హైదరాబాదు బి వలె, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 పరిచయప్రతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11-00 ఆం-వా, 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన,

హైద్రాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (హైదరాబాద్ మాతమే)

69.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ. వలె 7-45 ప్రసార సమాప్తి.

హిందూస్థాన్ స్టీల్ సంస్థకు రు. 66.36 మిలియన్ల లాభం

రాంచి, డిసెంబరు 26

రాంచిలోని హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ సంస్థకు తన్ని పద్దులుపోను 1962-63 సంవత్సరంలో 66.36 మిలియన్ల రూపాయల లాభం చేకూరింది.

అయితే ఈ సంస్థకు తొలి నాటి నుండి ఇప్పటివరకూ పేరుకున్న నష్టం 61.59 కోట్లుంది. ఇదంతా డిప్రిసియేషన్ విలువలు, వడ్డీబుణాల వల్ల సంభవించిన నష్టం.

ఈ సంస్థలో తయారైన వస్తు సామగ్రి అమ్ముకం అభివృద్ధి కరంగానే ఉన్నట్లు నివేదికను బట్టి తెలుస్తున్నది. 1960-61లో ఈ సామగ్రి అమ్ముకము వల్ల 442 మిలియన్ల రూపాయలు రాగా 1962-63లో 1805 మిలియన్ రూపాయలు చేకూరాయి. 1962-63 లో ఈ సంస్థద్వారా ఉత్పత్తి అయిన వస్తుసామగ్రుల మొత్తం టన్నే జి 11 35,383 టన్నులు అత్యవసర రక్షణావసరాలను ఆదుకోడానికై ప్రత్యేక తరహా ఉక్కుకూడా ఇక్కడ గనియంగా ఉత్పత్తి చేయబడింది.

ఈ సంస్థ తయారుచేసే అనుబంధ సామగ్రి అమ్ముకం ద్వారా 20.60 మిలియన్ రూపాయలు లభించాయి. ఇందులో 1.80 మిలియన్ రూపాయలు విదేశాలకు ఎగుమతులవల్ల వచ్చాయి 4.33 మియన్ల రూపాయల విలువచేసే పిగ్ ఐరన్, శాంగిల్స్, ఎ.ఎస్ రాడ్లు కూడా విదేశాలకు ఎగుమతి అయ్యాయి.

ఐదు ప్రముఖ జపాన్ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారము అలాయి ఉక్కు కర్మాగారానికి అవసరమైన పరికరాలన్నీ ఈ సంస్థకు లభిస్తాయి. ఈ అలాయి ప్రాజెక్టుకై 650 మిలియన్ల రూపాయలు ఖర్చు అంచనా వేశారు.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-00 వాతావరణ సూచన కదంబం వీణ, వేణువు, పమొబిన్, 2-30 ప్రసార సమాప్తి.

3-30 హైదరాబాదు ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం (మద్రాసు నుండి కేలే), 8-55 హైదరాబాద్ ఎ వలె, 9.15 ఇండియా-చైనా భూతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (కేలే)

విజయవాడ

357.1 (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వాద్యబృందము, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు 8-30 హరిత్యాగ శంకరరామ నరసింహశాస్త్రి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, [హైదరాబాద్ నుండి కేలే], 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్ నుండి కేలే, 1-30 భారతదేశం-చైనా భూతం: 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక [ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం [మద్రాసునుండి కేలే], 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 పల్లెపాట 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11-00 ఆం-వా, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధభారతి (కేలే)

బొంబాయిలో పతిత స్త్రీ సముద్ధరణ కేంద్రం భవనం

ప్రధాని ప్రారంభోత్సవము

బొంబాయి, డిసెం 26

పతిత స్త్రీ సముద్ధరణ కేంద్రము నూతన భవనానికి ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రంలో 150 మంది-100 మంది స్త్రీలు, 50 మంది బాలలకు వసతి కలిపించబడుతుంది.

మహిళా ప్రపంచం

4 వ పేజీ తరువాయి)

ప్రాచీనకాలంలో సంతానంతల్లి పేరనే చెప్పబడేవారు. తల్లిగాత్రాలను గ్రహించటము ఆచారంగా వుండేది. చారిత్రకంగా చూస్తే సొంతవాహనరాజుల కాలంలో కూడా (అంటే క్రీస్తుపూర్వం రెండు సహస్రశతాబ్దాలకాలంనాడు) తల్లి పేరును తనయులుతమనామధేయం ముందు గ్రహిస్తూఉండటం కనిపిస్తుంది. గౌతమిఅనే రాణి పుత్రుడు తనను గౌతమీపుత్ర సాతకర్ణి అని చెప్పుకోవడం ఇందులకు దాహరణ. ఇదేవిధంగా భార్యను కూడా గౌరవించాలని మన స్మృతింకా చెపుతున్నారు. పైవిధంగా చెప్పబడిన ధర్మపాలన నేటికీవిధంగా మార్పు చెందడం ఆశ్చర్యకరం. వేదకాలములో స్త్రీలకుండిన యీగౌరవాలు క్రమంగా క్షీణిస్తూ రావడానికి ఆయాకాలపరిస్థితులు దోహదం చేశాయి. ధర్మములో స్త్రీకి స్వాతంత్ర్యమే లేదు.

"అస్వతంత్రా ధర్మే స్త్రీ" అని గౌతమధర్మ సూత్రము చెప్పుతున్నది. భర్త యనుమతిలేనిదే స్త్రీ ధర్మమున్నూ చేయడానికి వీలు లేదు. ఉపవాసములు. వ్రతములు, దానధర్మములు అన్నీ పతియనుజ్ఞతోనే చేయవలెనట. ఏది ఏమైనా, దానధర్మాలు చేయడంలో స్త్రీలే ముందంజ వేసినట్లు తోస్తున్నది. మనశాసనాలూ, చారిత్రకాంశాలూ గమనిస్తే రాజవంశపు స్త్రీలు, ధనిక వర్గాలకు చెందిన స్త్రీలు దానధర్మాలనెక్కువగా చేసినట్లు తెలుస్తున్నది. ఇందులో మత ప్రభావంగల దానాలు ఎక్కువ. బౌద్ధ క్షేత్రులకూ మఠాలకూ, శైవమఠాలకూ ఆలయాలకూ ఎక్కువగా దానాదికాలు చేయబడినవి. ఆదినుండే స్త్రీలలో గల మత విశ్వాసమే ఇందుకు కారణం. సాతవాహన "చాళుక్య" కాకతీయ వంశములు మొదలు నేటి వరకు అన్ని రాజకుటుంబాలలోనూ స్త్రీలు తమపేర వేయించుకొనిన దానశాసనాలు నేటికీ అనేకం గోచరిస్తాయి.

రాజకుటుంబపు స్త్రీలలో నేగాక వేశ్యా కులంలోకూడా కొందరు అగ్రహార, తటాక, అన్నదానాలు చేసి విఖ్యాతలయినారు. ఇట్టిమహనీయురాండ్రలో 17వ శతాబ్దానికి చెందిన రామానగూటి ప్రసిద్ధిగన్నది.

"పరామ కట్టించి యిడె నగ్రహారంబు
పుడమి రామాంబాఖ్య పురమ నంగ
నమరెనే ధన్య విద్యాలయం బొనరించి
తిరముగా శివప్రతిష్ఠ జేసె
నెంచియే పుణ్యపెట్టించె నందనవని
కొరలేని విరులెత్తి కొమరు మిగుల
నేమాన్య జీవనం చెసగ తటాకంబు
ఘటియించె సేతుమార్గంబునందు
మేటియెన్వ తెగండర కోటలోన
మరియునిత్యాన్నదానాది మహిమ లంది
పార్వతీకులనిత్యోత్సవ మొనర్చె
నట్టి రామావధూటి కనలవె పొగడ.

ఈమె తనపేర నొక్క అగ్రహారాన్ని కట్టించియిచ్చినదనీ, శివాలయ ప్రతిష్ఠ, వన తటాకాదుల నిర్మాణమేకాక నిత్యము అన్నదానము చేస్తూండేదని ముద్దుపళని తను రచించిన రాధికా సాంత్వన కావ్యములో చెప్పినది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నూత్న సభ్యమండలి

హైదరాబాద్, డిసెం 26

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి 1964-67 సంవత్సరాలకుగాను పునర్నిర్మించబడిన సభ్యుల పూర్తి జాబితాను నేడు విడుదల చేశారు:

సాహిత్య సంస్థల ప్రతినిధులు

రాష్ట్రంలోని వివిధ సాహిత్య సంస్థల ప్రతినిధులుగా ఎన్నుకోబడిన 24 గురు ప్రతినిధులు:

ఎన్. నరోత్తమరెడ్డి ఎం.పి. (ఆంధ్ర సారస్వత పరిషత్); గడియారం రామకృష్ణశర్మ, అలంపురం (ఆంధ్ర సారస్వత పరిషత్తు); డా॥ బి. రామరాజు (లక్ష్మణరాయ పరిశోధక మండలి); డా॥ పల్లా దుర్గయ్య [ఆంధ్ర రచయితల సంఘం]; చలమచర్ల రంగాచార్యులు (సంగమం ప్రధిజ్ఞానకోశం); హబీబురహమాన్ [అంజుమన్ తరక్కీ ఉర్దూ); పోతుకూచి సాంబశివరావు (నవ్యసాహితీ సమితి); కేంద్ర ఉపమంత్రి బి. ఎస్. మూర్తి, న్యూఢిల్లీ సుఖేలా నికేతన్; పాలగుమ్మి పద్మరాజు, మద్రాసు ఆంధ్ర విశ్వసాహితి]; పైడిపాటి సుబ్బరామశాస్త్రి, విజయవాడ [ఆంధ్రప్రదేశ్ విద్యా పరిషత్తు]; ఎ. ఎన్. నరసింహం అనకాపల్లి (అనకాపల్లి సాంస్కృతిక సంఘం]; నోరి నరసింహశాస్త్రి, రేపల్లె (సాహితీ సమితి]; టి. కె. తిరువెంగడాచార్యులు, చిత్తూరు (సంస్కృత భాషా ప్రచారిణీ సభ); సి.వి. సుబ్బన్న శతావధాని, ప్రొద్దుటూరు (శ్రీ రాయలసాహిత్య పరిషత్తు]; మోటూరి సత్యనారాయణ, మద్రాసు (తెలుగుభాషా సమితి]; ముళ్ళపూడి తిమ్మరాజు, తణుకు (నరేంద్రనాథ సాహిత్య మండలి); పోతుకూచి సూర్యనారాయణమూర్తి, రాజమండ్రి [ఆంధ్రచారితక పరిశోధక మండలి]; దంటు భాస్కరరావు ఎం.ఎల్.ఏ., కాకినాడ (ఆంధ్ర సాహిత్య పరిషత్తు]; హీరాలాల్ మోరియా, ఖమ్మం (ఖమ్మం జిల్లా రచయితల సంఘం); బలివాడ కాంతారావు, విశాఖపట్నం [విశాఖ రచయితల సంఘం); పురిపండా అప్పలస్వామి విశాఖపట్నం (కవితా సమితి); డా॥ త్రిపురనేని వెంకటేశ్వరరావు, గుడివాడ [కవిరాజ సాహిత్య విహారము; డా॥ కె. సుప్రసన్నాచార్య, వరంగల్ [కులపతి సమితి]; తుమ్మల వెంకట్రామయ్య, విజయవాడ [అభ్యుదయ రచయితల సంఘం].

యూనివర్సిటీల ప్రతినిధులు

ఆంధ్రా యూనివర్సిటీ ఎస్. ఆర్, వై. రామకృష్ణ ప్రసాద్, మద్రాసు; ప్రొ॥ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్, వాల్తేరు; శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ- ఎం. రామానుజరావు నాయుడు, రిజిస్ట్రారు, తిరుపతి; ప్రొ॥ పింగళి లక్ష్మీకాంతం, తిరుపతి; ఉస్మానియా యూనివర్సిటీ- భద్రరాజు కృష్ణమూర్తి, పి. యశోదారెడ్డి;

ఇతర అకాడమీల ప్రతినిధులు

సంగీత నాటక అకాడమీ- కె. వి. గోపాలస్వామి; పసల సూర్యచంద్రరావు; లలితకళా అకాడమీ- ఎస్. సంజీవదేవ్. తుమ్మపూడి: ఎల్.వి.వి. చౌదరి, పెదపనగల్లు:

ప్రభుత్వ ప్రతినిధులు

సయ్యద్ నవాజిష్ హుసేన్ రజ్వి [విద్యావ్యవహారాల ఆర్థికశాఖ సలహాదారు], ఎల్. ఎన్. గుప్త [విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి]; మగ్దుమ్ మొహియుద్దీన్ ఎం. ఎల్. సి. [ప్రొ॥ ఖండవల్లి లక్ష్మీరంజనం [పరిశీలకులు ఇరువురు రాష్ట్రంలోని ఇతర భాషల ప్రతినిధులుగా ప్రభుత్వం నామినేట్ చేసినవారు].

ప్రభుత్వం నామినేట్ చేసిన పండితులు

డా॥ వి. గోపాలరెడ్డి ఎం. పి. [న్యూఢిల్లీ], ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ [బాపట్ల] నాయని కృష్ణకుమారి విశ్వనాథ సత్యనారాయణ [విజయవాడ], రాయప్రోలు సుబ్బారావు [సికింద్రాబాదు], డా॥ దివాకర్ల వెంకటావధాని, అబ్బూరి రామకృష్ణరావు. డా॥ సి. నారాయణరెడ్డి, నార్ల వెంకటేశ్వరరావు [విజయవాడ], దేవులపల్లి రామానుజరావు, గడియారం వెంకట శేషశాస్త్రి ఎం.ఎల్.సి. [పొద్దుటూరు], గుర్రం జాషువా [గుంటూరు], తాపీ ధర్మారావు, దాశరథి [మద్రాసు], టి. శివశంకరస్వామి [ఒంగోలు], రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ [చిత్తూరు]; బోయిభీమన్న, విద్వాన్ విశ్వం (మద్రాసు), ఎ.రమేశ్ చౌదరి [మద్రాసు], ఎ. ఎస్. రామన్ [బొంబాయి], ఎం. శేషాచలపతి, నిడదవోలు వెంకట్రావు [మద్రాసు]

4 వ సంయుక్త వారం

వీరుడైన తండ్రి, సాహసవంతుడైన కొడుకులమధ్య జరిగిన సాహసోపేతమైన సంగ్రామాన్ని తిలకించండి.

రామ్సే ప్రొడక్షన్స్ (ఇండియా) సమర్పించు:

రుస్తుమ్ షోరాబ్

దర్శకత్వం:
విక్రమ్ బేడేకర్

సంగీతం:
ఎఫ్. యు. రామ్సే

తా: పృథ్వీరాజ్, సురయ్యా, ప్రేమ్‌నాథ్, సజ్జన్, అజాద్, హీరాలాల్, బద్రిప్రసాద్.

ప్యాలెస్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 9-30, 6-30, 9-30.

అలంకార్‌లో స్త్రీలకు ప్రత్యేక స్థలం గలదు.

-కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

22 వ సంయుక్త వారం

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-15, 9-30.

నేడు సా॥ 2-30 గం॥
గొప్ప విడుదల
పురజనుల కోర్కెపై
5 రోజులు మాత్రమే

రాజు - పేద
— (తెలుగు) —

దర్శకత్వం:
బి. ఎ. సుబ్బారావు

తా: ఎన్. టి. రామారావు, లక్ష్మీరాజ్యం, రంగారావు, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు,

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2.30, 6-15, 9-30

40 వ..... వారం.....!
రాహత్
2, 6, 9-45



40వ వారం: జి.ఆర్.టాకీస్-హనుమకొండ
13వ వారం: నాగేశ్వర్ —కొత్తగూడెం
12వ వారం: భారత్ —కరీంనగర్
11వ వారం: శ్రీకృష్ణా —సూర్యాపేట
10వ వారం: సిటీటాకీస్—రాయచూర్

—త్రమియా విడుదల

22 వ వారం

రావత్ ఫిల్మ్స్:

దిల్ హీతోహై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సలితాఛటర్జీ.

జమ్‌ఖుద్-హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

18 వ వారం!

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

సుభాష్- ముషీరాబాద్
విజయలక్ష్మి- అమీర్‌పేట్

ఆటలు: 2-30, 6-00, 9-30

8వ వారం!

ప్రభాత్-నిజామాబాద్

—పూర్ణా విడుదల.

10 వ వారం!

సాధనవారి

తోబుట్టువులు

*సావిత్రి, జమున, జగ్గయ్య, కాంతారావు.

సాగర్-హైద్రాబాద్

2-00, 6-00, 9-30.

శ్రీకాయ్ టాకీస్-సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-30

8 వ సంయుక్త వారం!

నసీర్ హుసేన్స్ సంగీతమయ చిత్రం:

ఫిర్ వోహి దిల్ లాయా హూం

(ఈస్ట్‌మన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, ఆషాపారిఖ్, రాజేంద్రనాథ్, ప్రాణ్, వాసి, తబస్సుం, వీణ.

రచన, నిర్మాణం, దర్శకత్వం: నసీర్ హుసేన్.

సంగీతం: ఒ. పి. నయ్యర్,
పాటలు: మజ్రూ.

రాయల్ హైద్రాబాద్
నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేడే సా॥ 2-30 గం. కు గొప్ప విడుదల

ఎన్. ఎ. టి. వారి:

పాండురంగ మాహాత్మ్యం

దర్శకత్వం: కె. కామేశ్వరరావు. సంగీతం: టి. వి. రాజు.

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, బి. సరోజాదేవి, నాగయ్య, శివరావు.

కమల్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

రేపటినుండి: ప్యారడైజ్ సికిందరాబాద్

—ఎ ఎస్. ఎన్. ఎ పి. విడుదల.

నేడు మ॥ 12-30 గంటలకు

గొప్ప విడుదల

అద్భుత సన్నివేశములు, సాహస కృత్యములుగల మహత్తర చిత్రం.

బ్రాడ్వే పిక్చర్స్ వారి:

ఫౌలాద్

(రంగులో కొంత భాగము)



తా॥ దారాసింగ్ * ముంతాజ్ * మినూముంతాజ్, * కింగ్ కాంగ్.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్. సంగీతం: జి. యస్. కొహిలి.

నౌరంగ్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేడు, రేపు, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబంలోని ప్రతి సభ్యుడు తప్పక చూడవలసిన చిత్రం

నరేష్ సైగల్ సమర్పించు:

ప్యార్ కా బంధన్

కథ, నిర్మాత, దర్శకుడు: నరేష్ సైగల్ పాటలు: సాహిర్ సంగీతం: రవి.

తా: రాజ్‌కుమార్, నిషి, నాజ్, కేవల్ కుమార్, ఇందిర, గుమల్, జానీవాకర్.

లిబర్టీ బషీర్‌బాగ్, హైదరాబాద్. ప్రకాష్ ముగల్‌హాట్, హైదరాబాద్.

నేటి నుండి ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు లక్ష్మి - గుల్బర్గా

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Publishedby N. NarothamReddy M.A.
for the GolkondaPublications Ltd at Golkonda
Printing Press, Hyderabad A P.

మెసర్స్ కల్యసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (42262)

హైదరాబాద్, డిసెంబరు 26

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పొలాకులుబియ్యం	56-00 57-00
కుజ్జులు	57-00 58-50
19 నెంబర్లు	56-00 59-00
కొడ్డుబియ్యం	54-00 55-00
బసంగి	58-00 54-50
నాణకరాంలు	58-00 60-00
జంగారు తీగెలు	70-00 76-00
గొట్టెబియ్యం	50-00 58-00
24 నంబర్లు	74-00 77-00
ఎస్.కె.కె. బియ్యం	71-00 73-00
కొత్త సాంబర్లు	59-00 64-00
పాతసాంబర్లు	70-00 80-00
కుసుమబియ్యం	65-00 67-00
పచ్చజొన్నలు	84-00 35 00
చట్టిజొన్నలు	87-00 89-00
తెల్లజొన్నలు	44-00 46-00
వసువు	156-00 160-00
కందులుపెద్దవి	62-00 65-00
కందులుచిన్నవి	55-00 57-00
మినుములు	58-00 64-80
సెనగలు	55-00 57-00
పెసలు	55-00 61-00
ఉలవలు	26-00 26-75
తెల్లం	69-00 78-00
మిరపకాయలు	120-00 205-00
చింతపండు	35-00 35-00
వుల్లిగడ్డ	25-00 28-00
యెల్లిగడ్డ	75-00 90-00
తెల్లనువ్వులు	114-00 12500
ఆముదాలు	61-00
ధనియాలు	72-00 80-00
కుసుమలు	48-00 49-00
ఇలాతిపల్కుపెద్దది	96-00 98-00
ఇలాతిపల్కు సం॥1కి	72-00 76-00
బన్సిగోధుమలు	56-00 66-00
కర్ బతిగోధుమలు	55-00 60-00
కందిపప్పు పెద్దది	92-00 95-00
కందిపప్పు చిన్నది	84-00 86-00
సెనగపప్పు	64-00 66-00
మినుపపప్పు	82-00 85-00

నేడు 3-15 గంటలకు

విడుదల

ఆకర్షణీయమైన రంగులలో అద్భుత సన్నివేశముల చిత్రించిన గాథాచిత్రం

ఈగల్ ఫిల్మ్స్:

ప్రొఫెసర్

(రంగుమన్‌కలర్) (కొత్తప్రింటు)

తా॥ పద్మినీకపూర్, కల్పన, లలితాపవార్.

దర్శకత్వం: లేఖ్ టాండన్

సంగీతం: శంకర్ - జైకిషన్

అశోక్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

సైప్రస్‌కు టర్కీ నౌకల ప్రయాణం

అంకారా, డిసెంబరు 26

టర్కీ నౌకాదళాలు సైప్రస్‌కు ప్రయాణంచేసి పంపబడినట్లు టర్కీక్షవిదేశాంగ మంత్రిఫుర్బాదిన్ ఎర్కిన్ గకరాత్రి ప్రకటించాడు. ఎన్ని నౌకలు పంపబడినవో ఆయనతెలుపలేదు.

టర్కీ అధ్యక్షుడు గమాల్ గర్సెల్ నిన్న బ్రిటన్ రాణి ఎలిజబెత్‌కు, అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్‌కు, జర్మనీ అధ్యక్షుడు డిగాల్‌కు, గ్రీకురాజు పాల్‌కు ఒక సందేశము పంపాడు సైప్రస్‌లోని గ్రీకు వర్గం వారు టర్కిష్ వర్గంవారిపై తీవ్ర హత్యాకాండ సాగిస్తున్నట్లు ఆ సందేశంలో పేర్కొనబడినది.

సైప్రస్ అంతర్కలహాలను నిరోధించడానికి ఎల్లవిధాల సాయపడ వలసిందిగా ఆయన ఆయా దేశాధిపతుల్ని కోరాడు.

ప్రెస్‌రిపోర్టర్స్ గిల్డ్ ఏర్పాటు

హైదరాబాద్, డిసెం 23

నగరంలోని పత్రికా ప్రతినిధులు, పత్రికావిలేఖరులు నిన్న ఈసమావేశమై "ది ప్రెస్ రిపోర్టర్స్‌గిల్డు"అనే సంస్థను ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి శ్రీ వి. ఏ. పన్నీకర్ (పి.టి.ఐ) అధ్యక్షత వహించారు. వృత్తిసంబంధమైన ఉత్తమ ప్రవర్తన, స్థాయి, రిపోర్టింగ్ సౌకర్యాల అందుబాటు మున్నగురంగాల్లో ఈ సంస్థకృషిచేస్తుంది. శ్రీయుతులు సి. వి. హెచ్. రావు, పి ఎస్. సుబ్రహ్మణ్యం, సి ఎస్. నాయుడు, కె. తాతారావులుగిల్డు అధ్యక్షవర్గంగా తాత్కాలికముగా ఏర్పాటైయ్యారు. కార్యదర్శిగా శ్యాంరావు హర్నూర్కర్, సంయుక్త కార్యదర్శిగా ఆర్. శ్రీనివాస్, కోశాధిపతిగా వి. మాణిక్ కురులిలే ఎన్నుకోబడ్డారు. ఈగిల్డునియమావళి ప్రకారం న్యూస్‌ఎడిటర్లు, సబ్ ఎడిటర్లు, పార్టుటైం రిపోర్టర్లు, ప్రెస్ ఫొటోగ్రాఫర్లు అసోసియేట్ సభ్యులు కావచ్చు.

ఆఫ్‌గన్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

నేడే నగరానికి రాక

హైదరాబాద్, డిసెంబరు26

ఆఫ్‌గన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఒకటి రేపు ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి వస్తున్నది. బేగంపేట విమానాశ్రయంలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, మేయరు శ్రీ బనారసీలాల్ గుప్తా, ఉభయ శాసనసభల అధ్యక్షులు స్వాగత మిస్తారు. ఆఫ్‌గన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం లేకుప్యూ అతిగృహములో బస చేస్తారు.

రేపు ఉదయం ఈప్రతినిధివర్గ సభ్యులు ముఖ్యమంత్రిని స్వీకరును; గవర్నరును, శాసనమండలి అధ్యక్షుని కలుస్తారు. సాయంత్రం వారు నగరపౌరసత్కారాన్ని స్వీకరిస్తారు. అనంతరము రాష్ట్రశాసన సభ్యులను కలుస్తారు, రాత్రికి ప్రభుత్వం ఇచ్చే విందుకు హాజరవుతారు. 28వ తేదీన ఆఫ్‌గన్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్, గోలకొండకోట రాజేంద్రనగర్, సాలార్‌జంగు మ్యూజియం, సందర్శించి ఆ సాయంత్రం బొంబాయి వెళ్తారు

మల్లేపల్లిలో ఒకని హత్య

పోలీసులచే నిందితుని అరెస్టు

హైదరాబాదు, డిశం 26

డిసెంబరు 21వ తేదీ రాత్రి మల్లేపల్లిలో ఇబ్రాహీం అనునాతని చంపాడన్న ఆరోపణపై మహ్మద్ గౌస్ నేడు అరెస్టు చేయబడినాడు.

21వ తేదీరాత్రి ఇబ్రాహీం తన స్నేహితుడు జానిమియాతో పరిఫ్ అనునాతడు డబ్బు ఇవ్వాల్సి ఉండగా గౌస్ దుకాణానికి వెళ్లాడు. జానిమియా మరియు గౌస్ సోదరుడు యూసుఫ్ మధ్య ఘర్షణ చెలరేగింది. వారి కోట్లాటలో ఇబ్రాహీం జోక్యం కల్గించుకున్నాడు, గౌస్ ఇబ్రాహీంను ఇనుప కడ్డీతో కొట్టగా తీవ్రమైనదెబ్బ తాకి కింద పడిపోయి చచ్చాడు.

రైటర్ హెడ్ కానిస్టేబుల్ అరెస్టు

హైదరాబాద్, డిసెం 26

మచిలీపట్నం తాలూకా పోలీసు స్టేషన్ రైటర్ హెడ్ కానిస్టేబుల్ రు. 10 వేలు అపహరించి పారిపోయాడనే ఆరోపణకలదు ఈతను శాదేపల్లిగూడెంలో అరెస్టు చేయబడినాడు

పెసరపప్పు	78-00 80-00
పల్కునూనె 10కిలో	17-25
కల్నిపిండి	24-00 24-25
అనుములు	61-00
పత్తిగింజలు	32-00 36-00

(మొదటిపేజీ తరువాయి)

భాషా పత్రికలు

భారతీయ భాషా పత్రికలకన్నా ఇంగ్లీషు పత్రికలు కొంచెం మెగుగైన పరిస్థితిని అనుభవిస్తున్నాయనీ, అవీ అతి ప్రధానమైనవిగా భావించబడుతున్నాయనీ ప్రధాన మంత్రి అన్నారు. అంతేకొంతమేరకు అలాగే కొనసాగినప్పటికీ, దేశీయ భాషలలో పత్రికలు ఇతోధికంగా రావాల్సి ఉందని నెహ్రూ చెప్పారు.

భారతీయ భాషలు శీఘ్రగతిన పెరుగుతున్నాయనీ, వివిధ భారతీయ భాషలలో ప్రచురితమైన వార్తా పత్రికలను అత్యధిక ప్రజలు చదువుతారనీ, గత రెండేళ్ళ కాలంలో పత్రికా పాఠకుల సంఖ్య ఉద్ధృతముగా పెరిగినప్పటికీ, ఇండియాలో వార్తాపత్రికలు చదివే పాఠకుల సంఖ్య చాలా తక్కువనీ, పత్రికల సర్క్యులేషన్ అంకెలు సత్యస్థితికరంగాలేవనీ నెహ్రూ చెప్పారు.

ఈఖర్చు లేదా జపాన్‌లోని సర్క్యులేషన్ అంకెలతో పోల్చిచూస్తే అవి చాలా తక్కువ అనీ ఆయన అన్నారు.

వివిధ విషయాలను ఈ సమాఖ్య ఎదుటపెట్టాలనీ, వాటిని పత్రికా రచయితలు పరిశీలించి, జర్నలిజం (పత్రికా రచన) స్థాయిని ఎలాపెంచేదీ నిర్ణయించుకోవాలనీ నెహ్రూ చెప్పారు.

శ్రీ ఎ సి బెర్జీ అధ్యక్షోపన్యాసము కావించారు పత్రికా ప్రవర్తనా సూత్రావళిని రూపొందించడములో ప్రెస్ కౌన్సిల్‌కు పత్రికా రచయితల సహకారాన్ని శ్రీ బెర్జీ సమాఖ్య తరపున తెలియజేశారు. ఆ కౌన్సిల్ ప్రణాళికలో కొన్ని మార్పులు అవసరమనీ అవి చాలా సులభంగా చేయవచ్చనీ ఆయనఅన్నారు. జర్నలిజంలో సమగ్రమైన శిక్షణ గరపేందుకు ఇదొక సాధనం కాగలదని ఆయన చెప్పారు.

వార్తా పత్రిక యజమానుల యొక్క వ్యాపార ప్రయోజనాలు మరియు ఆ ప్రజల హక్కుల మధ్యగల వ్యత్యాసాన్ని విస్పష్టంగా తెలియజేయడానికి చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

ఆరెకరాల లోపు భూమి ఉన్నవారిపై అదనపుశిస్తు కూడదు

గన్నవరం బహిరంగ సభలో

శ్రీ తెన్నేటివిశ్వనాథ సూచన

విజయవాడ, డిసెం 26

పన్నుల భారాన్ని మోయలేకుండా వున్నామని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ ప్రాంతాలలో పర్యటించనున్నసందర్భంగా తెలియజేయండని ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈనెల 21 న గన్నవరంలో జరిగిన బహిరంగసభలో రైతులకు సూచించారు.

ఆరు ఎకరాల లోపువున్న సన్నకారు రైతులకు అదనపు పన్నుభారం పుడరాదనీ పెద్దరైతులపై పన్నులు వేయవచ్చుననీ శ్రీ విశ్వనాథం అన్నారు.

రాష్ట్రంలో భూమిమీద పన్నులను యేవిధంగా పెంచుతూ వచ్చిందీ శ్రీ విశ్వనాథం వివరించారు. ప్రస్తుతము అమలు జరుపుతున్న అదనపు భూమి శిస్తును చిన్నరైతులకు ఉపసంహరించకపోతే వారికిశాంతియుత సత్యాగ్రహం తప్ప వేరే గత్యంతరం లేదని ఆయన అన్నారు.

ఆశే శాంతిని భగ్నంచేసే సత్యాగ్రహాన్ని ప్రేరేపించడం తమ ఉద్దేశము కాదన్నారు.

సభకు వచ్చిన రైతులు తమ గ్రామ భూములకు యకరా ఒక్కటికి యిదివరకు ఆరు రూపాయలు వుండే పన్ను ఇప్పుడు ముప్పైఆరు రూపాయలు అయినాయన్నారు.

శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ మూకఉమ్మడి సత్యాగ్రహముద్వారా రైతులు తమపైబడిన పన్నుల భారాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకురావాలన్నారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య మాట్లాడుతూ పన్నును విరమించేవరకూ ప్రజలు ఉద్యమం విరమించరాదన్నారు.

అఖిలపక్ష కార్యాచరణ సంఘము కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రభృతులు ప్రసంగించారు.

(స్వ వి)

పచ్చేనెల ఫిలిప్పైన్ అధ్యక్షునితో సుకర్నో చర్చలు

మనిలా, డిసెంబరు 26

మలేసియాతోసహా పెక్కు ఆగ్నేయాసియా సమస్యలను చర్చించడానికి ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో వచ్చేనెల ఫిలిప్పైన్ అధ్యక్షుడు మాక్సాగసే ను కలుసుకుంటారని ప్రకటితమైనది. సుకర్నో నిర్దిష్టంగా ఏ తేదీన పర్యటించేదీ తర్వాత ప్రకటితమవుతుందని శ్రీమక్సాగసే అన్నారు.

మద్రాస్‌లోని అధికారుల శిక్షణ పాఠశాల చ్యవన్ సందర్శన

మద్రాసు, డిసెంబరు 26

అధికారుల శిక్షణపాఠశాలను రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న మధ్యాహ్నం సందర్శించారు అధికారులైన అభ్యర్థులు శిక్షణ పొందుతుండగా చూస్తూ మంత్రి రెండు గంటపాటు గడిపారు.

సాయుధాధికారుల కొరత తీర్చడానికి ఈ సంవత్సరారంభంలో ఈ పాఠశాల స్థాపితమైనది. ఇలాంటి దే పూనాలో కూడా ఒకటి స్థాపితమైనది. అత్యవసర పరిస్థితి కాలంలో ఈ పాఠశాల తీవ్రతరమైన శిక్షణను గరపుతుంది. సైనికులశక్తిసామర్థ్యాలువారు పొందే శిక్షణపై ఆధారపడుతుందనీ, తమ పాఠాలనుతుచ్ఛంగా నేర్చుకోవాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతరంమంత్రి ఇక్కడికి సమీపాన తుంబారావద్దగల వైమానిక దళ కేంద్రాన్ని సందర్శించారు. శ్రీ చ్యవన్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ల పాఠశాలను కూడా సందర్శించారు.

చాలా చిన్న వయస్సు కలిగినప్పటికీ వైమానికదళం అత్యంత సమర్థవంతమైనట్టిదని మంత్రి కేంద్ర అధికారుల నుద్దేశించి మాట్లాడారు. శ్రీ చ్యవన్ వెంట ఆయన సతీమణికూడా ఉన్నది.

4వ వారం

సత్యమే భగవత్స్వరూపం

—మహాత్మాగాంధి

గాంధీ మహాత్ముని చిన్నతనంలో ఆయన హరిశ్చంద్రుని కథ విన్నారు. ఆయన మనస్సుపై అది హత్తుకుపోయిది ఆ గాథ ఆయన జీవితాన్ని తీర్చిదిద్దింది. సత్యాన్వేషణలో ఆయనకు స్ఫూర్తిప్రదమైంది.

తన ఆత్మకథలో మహాత్ముడిలా వ్రాశారు.

"ఈ నాటకం....."హరిశ్చంద్ర"..... నా హృదయాన్ని ఆకర్షించింది. దాన్ని సందర్శించడానికి విసుగులేదు. నాకు అవే స్మృతులు - నేనే ఎన్నో పర్యాయాలు హరిశ్చంద్ర పాత్ర ధరించినట్లు...ప్రతివారు హరిశ్చంద్రుని వలె సత్యపరాయణులై నడుకుకారు? దివారాత్రాలూ ఈప్రశ్నే నా మదిలో మెదిలేది. హరిశ్చంద్రుడు సిలిచిన అగ్ని పరీక్షలన్నింటికీ నిలిచి సత్యానుసరణ కావించాలన్న ఆదర్శమొక్కటే నాకు స్ఫూర్తినిచ్చింది. హరిశ్చంద్రుని గాథను అతరాలా విశ్వసించాను. నాకు హరిశ్చంద్రుడొక సజీవసత్యం. ఈనాడాగాథ చదివినా మునుపటివలె మనస్సు ఆర్ద్రమౌతుంది; తలుచుకుంటేనే బాష్పాలు ప్రవిస్తాయి."

ఆదర్శలోక సమర్పించు:

హరిశ్చంద్ర తారామతి

తా: పృథ్వీరాజ్, జైమాల, బాల్లు, ఉల్లాస్, తివారి, బి. యం. వ్యాస్

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

మరియు 3వ వారం!

మెజస్టిక్ గుల్జార్ జాల్నా తెలంగాణ్

-రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎన్.సి. సి.శిక్షణ

వచ్చే విద్యాసంవత్సరంనుంచి మరో 13,000 మందికి

న్యూఢిల్లీ, డిసెంబరు 26

జాతీయ విద్యార్థి సైనిక దళం తాలూకు నిర్బంధ సైనిక శిక్షణకార్యక్రమం క్రింద వచ్చే విద్యా సంవత్సరం నుంచి దేశంలో వివిధ ప్రాంతాలలోని ఇంజినీరింగు కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులలో చదువుకుంటున్న దాదాపు 13,000 మంది విద్యార్థులకు శిక్షణ యివ్వబడుతుంది. ఈ తరగతులలో దాదాపు 30,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో సుమారు 17,000 మంది యిప్పటికే జాతీయ విద్యార్థి సైనికదళంలో చేరి శిక్షణ పొందుతున్నారు.

శరీర దార్ఢ్యంగల విద్యార్థులందరికీ నిర్బంధంగా సైనికశిక్షణఇవ్వాలని గత సంవత్సరం జూలైలో నిర్ణయించినప్పుడు ఇంజినీరింగు విద్యార్థుల సమిత్తము చాలినన్ని సాంకేతిక విభాగాలు [ఇంజినీర్లు ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజినీర్లు తాలూకు విభాగాలు] ఏర్పాటుచేయడానికి అవసరమైన సాధనసంపత్తి లభ్యం కాకపోవడము చేత ఇంజినీరింగు విద్యార్థులనందర్నీ ఈ దళంలో చేర్చడానికి వీలుకాలేదు. ఇప్పుడు ఇటువంటి విభాగాలు చాలినన్ని ఏర్పాటుచేసి ఇంజినీరింగు విద్యార్థుల అందరినీ ఈ కళాశాలలోచేర్చి శిక్షణ ఇవ్వటం జరుగుతుంది.

—....

ఇరాక్ సాయుధ దళాలు

పార్టీ రాజకీయాలలో

పాల్గొనబోవని స్పష్టీకరణ

బగ్దాద్, డిసెంబరు 26

ఇరాకు ప్రధాని జనరల్ తాహెర్ యెహియా ఇకనుండి ఇరాక్‌సాయుధ దళాలు పార్టీ రాజకీయాలలోనుకార్యక్రమాలలోను పాల్గొనబోవని ప్రకటించారు.

త్వరలోనే ఒక సలహాకమిటీ ఏర్పరచబడుతుందని తాత్కాలిక రాజ్యాంగం ప్రకటింపబడుతుందని ప్రజలకు ప్రాథమిక హక్కులు ఇవ్వబడుతాయని వీరు తెలిపారు.

ఇరాక్ ప్రభుత్వము పరిపాలనను విశ్రాంతీకరిస్తుందని చెప్పారు వీరు.

గోఆరాధన గోరక్షణ కాజాలదు

శ్రీ యు. ఎన్. ఢేబర్ వివరణ

రాయిపూర్, డిసెం 26

"గోవును ఆరాధించినంత మాత్రాన గోరక్షణ జరిగినట్లు కాదు. భారతదేశ ఆర్థిక స్తోమతకు గోరక్షణ అత్యావశ్యకమే. కావున ఆవులనుండి ఎక్కువ ప్రయోజనాలు వ్యవసాయరంగానికి అందేట్లు, ప్రజల వినియోగానికి ఎక్కువగా పాల దిగుబడి లభించేట్లు కృషి జరగాలి" అని అఖిలభారత ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ అధ్యక్షుడు శ్రీయు ఎన్. ఢేబర్ అన్నారు

గతరాత్రి శ్రీ ఢేబర్ ఇక్కడగోసంరక్షణ సమ్మేళనాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వంవల్లను గోశాలలవల్లనే గోవులు రక్షింపబడవు. దేశంలో ప్రతికుటుంబమూ ముఖ్యంగా వ్యవసాయదారులు గోవులను పెంచి తమ ప్రయోజనాలనీ దేర్చుకోగలిగాలి అని శ్రీ ఢేబర్ అన్నారు.

—....

ఐ. జి. పి. చే రాజమండ్రి హోం గార్డుల తనఖీ

రాజమండ్రి, డిసెం 26

కంపెనీ కమాండర్ పి. కె. మోజెస్ నాయకత్వాన రెండు నెలల శిక్షణ పూర్తి కావించిన 220 మంది స్థానిక హోం గార్డులను మంగళవారం నాడు రాష్ట్ర ఐ. జి. పి. శ్రీ ఎ కె. కె. నంబియార్ తనఖీ చేశారు. శ్రీ నంబియార్ హోం గార్డులు చూపిన క్రమశిక్షణకు ప్రశంసించారు.

—....

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీస్

1964 జనవరి 25వ తేదీ నుండి రెండు సంవత్సరాల వరకు వరంగల్ రైల్వే స్టేషన్‌లో సైకిల్ స్టాండును నడుపుటకు టెండర్లు కోరబడుచున్నవి. రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జు మెంట్ పద్ధతిన టెండర్లు డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌కు సీలుచేయబడిన "వరంగల్‌లో సైకిల్ స్టాండు కాంట్రాక్టుకై టెండరు" అని వ్రాసి 1964 జనవరి 10వ తేదీలోగా అందునటుల పంపవలెను.

పూర్తి వివరములకై వరంగల్ సెంట్రల్ రైల్వే స్టేషన్ మాస్టరు లేక డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సికింద్రాబాద్‌ను సంప్రదించవలెను.

హైద్రాబాద్ కేంద్ర మధ్యన సినిమా హాల్ నిర్మాణము లేక పరిశ్రమ ప్రారంభానికి సదవకాశం నిజాం ప్రయివేట్ ఎస్టేట్ మేనేజింగ్ కమిటీ ఉత్తర్వు ప్రకారం ఖాళీ స్వాధీనంతో విలువైన ఆస్తిని

5-1-1964 ఆదివారం ఉ॥ 10-00 గం.

వేలంలో అమ్మబడును

హైద్రాబాద్ నగర మధ్యమున మెహదీ మహబూబ్ సిమెంటు రోడ్ పైనగల 6000 చ. గ. వైశాల్యగల బారిఖానా అనే ప్రాంతము బహిరంగ వేలములో ఎక్కువ పాటదారు పేర అమ్మబడును. వేలంకు సంబంధించిన ప్లాను, నిబంధనలుగల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

సంప్రదించండి:

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ప్రభుత్వ, పబ్లిక్ ఆక్షనీర్స్

దివాన్ దేవిడి: హైద్రాబాద్.

ఫోన్: నెం. 44111.

విలువైన ఆస్తి వేలం అమ్మకం

ఖాళీ స్వాధీనంలో 1-1-1964 ఉ॥ 11-00 గం.

నిజాం ప్రయివేట్ ఎస్టేట్ మేనేజింగ్ కమిటీ ఉత్తర్వు ప్రకారం

వేలం జరుపబడును

హైద్రాబాద్‌లో పురాతనమైనట్టి ప్రముఖ వ్యాపార కేంద్రమయిన లాడ్ బజార్‌లో సిమెంట్ రోడ్ పైన, ముబారక్ మహల్ ప్రాంతంలో 1600 చ. గ. స్థలమును వేలం ప్రదేశమున మాచే ఎక్కువ పాటదారుపేర అమ్మకం జరుగును. వేలం యొక్క ప్లాన్ నిబంధనలు గల పూర్తి వివరముల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

సంప్రదించండి;

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ప్రభుత్వ, పబ్లిక్ ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, హైద్రాబాద్, ఫోన్: 44111.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

26 డిసెంబరు 1963

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క వాయిదా వేయబడిన సమావేశం సోమవారం 30 డిసెంబరు 1963 పగలు 3 గంటలకు దారుల్‌షఫాలోని కార్పొరేషన్ హాలులో ఈక్రిందివ్రాయబడిన అంశముల పరిశీలనకై జరుగుతుంది.

8-11-1963 తేదీనాటి నెం. 10 ఎజెండాలోని ఐటమ్ నెం. 32నుండి 51 మరియు 53 నుండి 73 వరకు.

తేదీ 16-11-1963 నెం. 11 ఎజెండాలోని ఐటములు నెం. 74నుండి 81 వరకు.

కార్యదర్శి